విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

గురువారం 18 సెప్టెంబరు 2025 8 పేజీలు

మహిళల సంక్షేమానికి పెద్దపీట

'స్వస్త్ నారీని ప్రారంభించిన గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్

విశాలాంధ్ర-విజయవాడ: కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం 'స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్'ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం ప్రారంభించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మహిళల ఆరోగ్యం, సంక్షేమానికి మొదలుపెట్టిన ఈ 'స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని వర్చ్యువల్ విధానంలో మధ్యప్రదేశ్‌లోని ధార్ నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ వికసిత్ భారత్ ప్రయాణంలో మహిళలు, యువత, పేదలు మరియు రైతులు మూల స్తంభాలని, వారి సంక్షేమానికి సంబంధించిన పథకాలను జాతికి అంకితం చేస్తున్నానన్నారు. మన దేశ పురోగమనానికి పునాది స్త్రీ శక్తీ అని, ఒక తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లు మొత్తం క్షేమంగా ఉంటుందని, అలాంటి తల్లి అనారోగ్యం పాలైతే కుటుంబ వ్యవస్థ మొత్తం కుప్పకూలుతుందని ప్రధాని అన్నారు. అందుకే మహిళలకి ఆరోగ్యం, పై అవగాహన కల్పించి బలమైన కుటుంబాన్ని నిర్మించాలనే ఉద్దేశ్యంతో ఈ "స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్" ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించి దేశంలోని తల్లులకి మరియు సోదరీమణులకు మిగతా 2 లో ...

కలెక్టరేట్‌లో విశ్వకర్మ జయంతి

ఘనంగా నివాళులు అర్పించిన కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ : విశ్వకర్మ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంప్రదాయ కళలు, కళాకారుల క్షేమం, సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని.. విశ్వకర్మ యోజన ద్వారా సాధికారిత కల్పించేందుకు కృషిచేస్తున్నాయన్నారు. అర్హులైన వారు ఈ మిగతా 2 లో ...

విశ్వకర్మల సంక్షేమానికి ప్రాధాన్యత : కలెక్టర్ తమీమ్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: చేతివృత్తుల కళాకారులైన విశ్వకర్మల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతతో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిగతా 2 లో ...

20న మాచర్లకు సీఎం

పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

విశాలాంధ్ర-మాచర్ల: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20న సీఎం చంద్రబాబు మాచర్ల రానున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాతో కలిసి సెంటాన్స్ పాఠశాలలో హెలీప్యాడ్ ల్యాడింగ్ పాయింట్, యాదవ బజార్, మిగతా 2 లో ...

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే

కుటుంబమంతా ఆరోగ్యం

స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర బ్యూరో మచిలీ పట్నం : ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉంటే వారి కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని, కుటుంబాన్ని చక్కదిద్దుకుంటారనే సత్సంకల్పంతో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. నగరంలోని చిలకలపూడి పాండురంగ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మంత్రి వైద్య శిబిరాన్ని, మందులను పరిశీలించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. జిల్లాకు వచ్చిన నూతన 108 అత్యవసర వాహనాన్ని లాంఛనంగా ప్రారంభించిన అనంతరం క్యాన్సర్ పరీక్షల సంచార వాహనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మహిళలు కుటుంబంలో అందరి బాగోగులు చూసుకుంటూ సమయానికి భోజనం చేయక తదితర కారణాల వలన తమ ఆరోగ్యంపట్ల అశ్రద్ధ వహిస్తారని, దాంతో ఆరోగ్య సమస్యలు వస్తుంటాయన్నారు. మహిళలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, రాష్ట్ర ప్రభుత్వం దాదాపు సగం పైగా బడ్జెట్ నిధులను వైద్య, విద్య రంగాలకు కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటించాలని లేకుంటే చిన్నప్పటి నుండే మధుమేహం, రక్తపోటు వంటి వ్యాదులకు గురవుతామన్నారు. పంజాబ్ రాష్ట్రంలో ప్రతిరోజు రెండు రైళ్లలో మిగతా 2 లో ...

మహిళా సాధికారతే

ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి గొట్టిపాటి
- మహిళల అభ్యున్నతే టిడిపి ధ్యేయం : చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు
- మహిళలకు ఆర్థిక భారం తగ్గించే దిశగా కూటమి ప్రభుత్వం : మహిళా కమిషన్ చైర్మన్ శైలజ



విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్రంలో మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం అయిన నేపథ్యంలో బుధవారం వినుకొండ పట్టణం నరసరావుపేట రోడ్‌లోని గంగినేని కళ్యాణ మండపంలో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సూపర్ సిక్స్- సూపర్ హిట్' స్త్రీ శక్తి విజయోత్సవ సభ నిర్వహించారు. శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, విశిష్టాథితులుగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని రాజకుమారి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డ్వాక్రా సంఘాలకు రుణాల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన 51.75 కోట్ల రూపాయల మెగా చెక్కును, 5 కోట్ల రూపాయల స్త్రీ నిది మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

మహిళల సంక్షేమానికి పెద్దపీట

అంకితం చేస్తున్నామన్నారు. ఇటువంటి ప్రతిష్టాత్మక ప్రచార కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబరు 17 నుండి ప్రారంభమై అక్టోబర్ 2న గాంధీ జయంతి వేడుకలతో ముగియనున్నాయి.ఈ కార్యక్రమంలో భాగంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ వేదిక వద్ద ఏర్పాటు చేసిన మోడల్ హెల్త్‌కేర్ కియోస్క్‌లను సందర్శించి వైద్య నిపుణులు మరియు రోగులతో సంభాషించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, తంగిరాల సౌమ్య, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, డాక్టర్ జి. లక్ష్మీశ, విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్,జి. రఘునందన్, గవర్నర్ జాయింట్ సెక్రటరీ పి.ఎస్. సూర్యప్రకాష్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబమంతా ఆరోగ్యం

ఆరోగ్య సమస్యలతో ఉన్నవారు ఢిల్లీ కి వెళుతున్నారని, యూరియా మందులు ఎక్కువగా వాడకం వలన జరుగుతోందని, వ్యవసాయ ఉత్పత్తుల కోసం అధికంగా క్రిమిసంహారక మందులు వాడడమే ఇందుకు కారణమన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల చాలా ప్రాధాన్యత నిస్తోందని, ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులు దృష్టి సారించాలని, ఒక ఆవుతో 30 ఎకరాల పంటలు పండించ వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా. ఏ. వెంకట్రావు, డిసిహెచ్ఎస్ శేషగిరిరావు, ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ట్రస్ట్ జిల్లా సమన్వయకర్త డా. సతీష్ కుమార్, మచిలీపట్నంవ్యవసాయ మార్కెట్ కమిటే చైర్మన్ కుంచె నాని, మున్సిపల్ మాజీ చైర్మన్ బాబాప్రసాద్, పలువురు వైద్య, ఆరోగ్య శాఖ వైద్యులు, సిబ్బంది, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

చెక్కులను నేతల చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిన్నర కాలంలోనే సూపర్ సిక్స్ హామీలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఆడబిడ్డలను ఆర్థికంగా సామాజికంగా పైకి తీసుకువెళ్లి వాళ్ళ కాళ్లపై వాళ్లు నిలబడి వ్యాపారాలు చేసుకొని ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలిపారు. మహిళా సాధికారతను దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారని అన్నారు. చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో పి -4 ద్వారా స్వశక్తి ఫౌండేషన్ చైర్మన్ లీలావతి ఆధ్వర్యంలో 100 పేద కుటుంబాలను దత్తత తీసుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శైలజ, శివశక్తి ఫౌండేషన్ మేనేజర్ గోనుగుంట్ల లీలావతి లు మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక భారం తగ్గించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం మహిళల్లో ఆదాయం గౌరవాన్ని పెంచుతుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ప్రతి మహిళకు 1500 నుండి 3000 వరకు ఆదాయం అవుతుందని అందుకు మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. నరసరావుపేట రోడ్డులోని సాయిబాబా గుడి వద్ద నుండి మహిళలు ర్యాలీ నిర్వహించారు. సభ వద్ద ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని మహిళా కమిషన్ చైర్మన్ శైలజ ప్రారంభించగా, మంత్రి గొట్టిపాటి రవి బీపీ చెక్ చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలతో పాటు 70 రకాల పరీక్షలు నిర్వహించారు. సభా ప్రాంగణంలో 15 మంది గర్భవతులకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు - లీలావతి దంపతులు సీమంతాలు చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బిజెపి నాయకులు యార్లగడ్డ లెనిన్ కుమార్ ఏర్పాటుచేసిన కేకును నేతలు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, బిజెపి నాయకులు మేడం రమేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో విశ్వకర్మ జయంతి

పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చేతివృత్తుల కళాకారుల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఆధునిక నైపుణ్యాల సముపార్జన ద్వారా చేతివృత్తులకు కొత్త వైభవం వస్తుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

20న మాచర్లకు సీఎం

ఆటోనగర్, ఎస్.కే. బి.ఆర్.గ్రౌండ్, కస్తూరిభా పాఠశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పర్యటనలో ప్రజలకు, కూటమి నాయకులకు అనుమతులు పరిమితంగా ఉంటాయన్నారు. వరికపూడిశెల శంకుస్థాపన నేపథ్యంలో మరోసారి నియోజకవర్గంలో చంద్రబాబునాయుడి పర్యటన ఉంటుందని, భారీ బహిరంగ సభతో కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అధికారులతో సమీక్షించి, ఏర్పాట్లలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జేసీ సూరజ్, ఎడిషనల్ ఎస్పీ సంజయ్, ఇతర ముఖ్య అధికారులు, ధారు నాయక్, జూలకంటి అక్కిరెడ్డి, సాతులూరి కుమార్, కొమెర దుర్గారావు, మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మధు, వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు, మేకల దాసు, గోగుల వెంకటరామిరెడ్డి, వజ్రం నాయక్, హనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మల సంక్షేమానికి ప్రాధాన్యత : కలెక్టర్ తమీమ్

జరిగిన విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలలో కలెక్టర్ పాల్గొని విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఖాజవలి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి మయూరి, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర సమన్వయ కమిటీ చైర్మన్ మెడపీ ప్రసాద్, చిరంజీవి, బిజెపి నాయకులు తిరువల్లూరి రమణ, జిల్లా సంఘ నాయకులు లాయర్ కాజా భరద్వాజ, గోనుగుంట్ల శివప్రసాద్, గోనుగుంట్ల సుధీర్, గోనుగుంట్ల సాయికృష్ణ, ప్రతిగడుపు ఆంజనేయరాజు, కొండా శంకరరావు , విశ్వబ్రాహ్మణ సంఘ పెద్దలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అభివృద్ధికి రూ.30లక్షలు నిధులు కేటాయింపు

విశాలాంధ్ర-విజయవాడ: న్యాయవాదుల సమస్యలకు నిరంతర కృషి చేస్తున్న ది బెజవాడ బార్ అసోసియేషన్ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.30లక్షలు నిధులు కేటాయిస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) ప్రకటన చేశారు. విజయవాడ ఉత్సవ్ నేపథ్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏకే భాషా అధ్యక్షతన అసోసియేషన్ హాల్‌లో అభినందన సభ బుధవారం జరిగింది. ఈ ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీని ఘనంగా సత్కరించి పలువురు న్యాయవాదులు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు కోరిక మేరకు అసోసియేషన్ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.30 లక్షలను వారం రోజుల్లోగా విడుదల చేస్తాననమి హామీ ఇచ్చారు. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న విజయవాడ ఉత్సవ్ కు అందరూ సహకరించాలని కోరుతూ ఈ ప్రోగ్రాంలో భాగంగా బెజవాడ బార్ అసోసియేషన్ ముందుగా విజయవాడ ఉత్సవము ను ప్రోత్సహిస్తూ బైక్ ర్యాలీ చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ స్ఫూర్తితో ప్రతి వార్డులో బైక్ ర్యాలీ చేపడుతున్నట్లు ప్రకటించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏకే భాషా మాట్లాడుతూ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకోసం సహాయం కోరగా తక్షణమే నిధులు కేటాయిస్తానని ప్రకటించడంతో తమకేంతో సంతోషానిచ్చిందన్నారు. ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజయ్ కుమార్ మాట్లాడుతూ విజయవాడ మన కలల రాజధాని అని అలాంటి విజయవాడని అభివృద్ధిలోకి తీసుకురావడం కోసం మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ విజయవాడ ఉత్సవ కార్యక్రమం ఎంతో అద్భుతమైనదన్నారు. ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ సుంకర రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ బెజవాడ బార్ కు చేస్తున్న ఈ సహాయం మరువలేనిది అని వీటితో పాటే న్యాయవాదులకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చాలని కోరారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు వేముల హజరత్తయ్య గుప్తా మాట్లాడుతూ ఇలాంటి దయ కరుణ కలిగిన మహానుభావులు మనకి ఎంపీగా రావడం మన అదృష్టం అని ఆయన అందుబాటులో ఉండటం మన అదృష్టమని వేదమంత్రాలతో ఆశీర్వదించారు. సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలులో పూర్తిగా విఫలం

విశాలాంధ్ర-విజయవాడ: అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన పీఆర్సీ ఇస్తామని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు నుంచి విముక్తి కలిగిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించడం బాధాకరమని ఎస్టీయు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గార్లపాటి అనుగ్రహ ప్రసాద్ అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈనెల 22 నుంచి దసరా సెలవులు ఇవ్వాలని, పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని,భోధనేతర పనులు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎమ్. బసవయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కె. శ్యామ్ ప్రసాద్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపాల కృష్ణ, ప్రమీల రాణి, ఆర్థిక కార్యదర్శి బి. అమర్ ఉపాధ్యక్షులు బివి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లైమ్‌లను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : పట్టణంలోని భవన నిర్మాణ కార్మికులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ని వారి నివాసంలో కలిసి, పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిందిగా వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా రాష్ట్ర సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న పెళ్లికానుక, కాన్పు, డెత్ క్లైమ్‌లు లభించకపోవడంతో సుమారు వెయ్యి మంది కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. 18వ తేదీ నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే నిధులు మంజూరు చేయించాలంటూ కార్మికులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లైమ్‌ల సమస్యను తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఎ ఐ టి యు సి) అధ్యక్షులు నీలకంఠం శివప్రసాద్, కమిటీ సభ్యులు పోతుపాక వెంకటేశ్వర్లు, వేముల శ్రీను, కర్ల జోజి, చిట్యాల మల్లయ్య, వావిళ్ళ యాదగిరి, వీర్ల శ్రీనివాసరావు, బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సహాయ సంచాలకులుగా ఎస్.వి. మోహన్‌రావుకు పదోన్నతి

విశాలాంధ్ర-విజయవాడ: ఎన్టీఆర్ జిల్లా డిపిఆర్‌వోగా విశేషమైన సేవలందించిన ఎస్‌వి మోహన్‌రావుకు రాష్ట్ర సమాచార శాఖలో సహాయ సంచాలకులుగా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. పదోన్నతి పొందిన ఎస్.వి. మోహన్‌రావును బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా, డిఆర్‌వో ఎం లక్ష్మీనరసింహంలు అభినందనలు తెలియజేసి సత్కరించారు. 2008వ సంవత్సరంలో సహాయ పౌర సంబంధాల అధికారి సమాచార శాఖలో ఉద్యోగ భాధ్యతలు స్వీకరించిన ఎస్.వి. మోహన్‌రావు విజయవాడ డివిజనల్ పిఆర్‌వోగాను, ఎన్‌టిఆర్ జిల్లా డిపిఆర్‌వోగాను విధులు నిర్వర్తించి తనదైన ముద్ర వేసుకున్నారు. మరింత సమన్వయం చేసుకోవాలని రానున్న దసరా మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ డిపిఆర్‌వోగా పదవీ భాధ్యతలు చేపట్టిన వై. బాలకృష్ణ జిల్లా కలెక్టర్ లక్ష్మీశను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డిఐపిఆర్‌వో కె.వి. రమణరావు, ఇన్‌చార్జ్ డిపిఆర్‌వో వై.బాలకృష్ణ, డివిజనల్ పిఆర్‌వో కె. రవి, ఎవిఎస్ వి.వి.ప్రసాద్ సిబ్బంది కె. గంగా భవాని, వై. గౌరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘ కార్యాలయము, జగ్గయ్యపేట

ఆర్.ఓ.సి.నెం.832/2022/ఎ1 తేది : 17-09-2025

బహిరంగ వేలం ప్రకటన

జగ్గయ్యపేట పురపాలక సంఘంనకు చెందిన మొదలగు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపుల బహిరంగ వేలము ద్వారా లీజుకు ఇచ్చు నిమిత్తం పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో కమిషనర్ గారిచే **ది. 25-09-2025 ఉదయం 11.00గంటలకు** నిర్వహించబడునని తెలియజేయడమైనది.

బహిరంగ వేలములో పాల్గొనువారు ఈ దిగువ నిబంధనలను లోబడి పాల్గొనవలెను.

వ.నెం.	వేలముపాట వివరము	వేలం ధరావత్తు	సాల్వెన్సీ విలువ
1	2	3	4
1.	Samineni Udayabhanu Municipal Shopping Complex First Floor - Shop No.5	Rs. 50,000/-	Rs.2,00,000/- మరియు మీ యొక్క ఆస్తికి సంబంధించిన 15 సం.ల EC దాఖలు పరచవలెను.
2.	Old Municipal Shopping Complex - Shop No.2 & 3	Rs.1,00,000/-	Rs.3,00,000/- మరియు మీ యొక్క ఆస్తికి సంబంధించిన 15 సం.ల EC దాఖలు పరచవలెను.
3.	IDSMT Municipal Shopping Complex First Floor - Shop No.16, Second Floor - Shop No.24	Rs. 1,00,000/-	Rs.3,00,000/- మరియు మీ యొక్క ఆస్తికి సంబంధించిన 15 సం.ల EC దాఖలు పరచవలెను.

సదరు వేలం నిలుపుదల చేయుటకుగాని, వాయిదా వేయుటకుగాని, రద్దుపరచుటకు గాని మరియు తిరస్కరించుటకుగాని కమిషనర్, జగ్గయ్యపేట పురపాలక సంఘము వారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరముల కొరకు మున్సిపల్ రెవెన్యూ అధికారి/రెవెన్యూ ఇన్‌స్పెక్టరు వార్లను కార్యాలయ పనివేళలయందు సంప్రదింపులు జరపవలసినదిగా తెలియచేయడమైనది.

సం/-. కమిషనర్,
జగ్గయ్యపేట పురపాలక సంఘం

వాడీవేడిగా చల్లపల్లి మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండల పరిషత్ సమావేశం వాడీవేడిగా సాగింది. ఎంపీపీ కోట విజయ రాధిక అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం మధ్యాహ్నం జరిగింది. మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు, పాగోలు ఎం పీటీసీ మేకా బంగారుబాబు, మాజేరు ఎంపీటీసీ తమ్ము లక్ష్మీలు సమస్యలు లేవనెత్తారు.మండల పరిషత్ నిధులతో పాగోలు గ్రామంలో డ్రైనేజీల నిర్మాణానికి వర్క్ కమిటీ తీర్మానం ఇచ్చినా వర్క్ ఆర్డర్లు ఎందుకివ్వలేదని ఎంపీటీసీ మేకా బంగారుబాబు ప్రశ్నించారు. భూమిపూజ చేసి మార్కింగ్ ఇచ్చి పనులు మొదలు పెట్టిన తర్వాత వర్క్ ఆర్డర్ లేదు పనులు ఆపేయాలని చెప్పిన వైనంపై మండిపడ్డారు. ఏ పనికీ వర్క్ ఆర్డర్ ఇవ్వలేదని, ఎన్నోసార్లు కార్యాలయానికి తిరిగానని, అధికారుల పనితీరు సరిగాలేదంటూ విమర్శించారు. మంగళాపురంలో జలజీవన్ మిషన్ పనుల్లో లోపాలున్నాయని, పైపులైను లీకులు వస్తున్నాయని సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు ఫిర్యాదుచేశారు. కాంట్రాక్టర్ పనులు సరిగాచేయలేదని, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జలజీవన్ మిషన్ పనులపై కమిటీవేసి విచారణ చేయాలన్నారు. ఉపాధి పథకంలో మొక్కలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. వృద్ధులకు ఇంటింటికీ వెళ్లి రేషన్ సరఫరా చేయటంలేదం టూ ఫిర్యాదుచేశారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మాజేరు పల్లెపాలెంలో అంగన్వాడీ భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయిందనీ, అద్దెభవనంలో కేంద్రం నడుస్తోందనీ, అంగన్వాడీకి వచ్చే పిల్లల సంఖ్య తగ్గిపోతోందని మాజేరు ఎంపీటీసీ తమ్ము లక్ష్మి సీడీపీవోకు తెలియచేశారు.ఆయా సమస్యలను సభ్యులు ప్రస్తావించటంతో ఎంపీపీ జోక్యం చేసుకుని అధికారులు నిబంధనల మేరకు నడుచుకోవాలనీ, పనులు ఆగటానికి వీల్లేదని, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.తహసీల్దార్ డి.వనజాక్షి, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఇన్చార్జి ఎంపీడీవో అతావుల్లా, ఇన్చార్జి ఏడీ డాక్టర్ నందకిషోర్, సీడీపీవో ప్రసన్న విశ్వనాథతోపాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న కారు - ఒకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కూచిపూడి : మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారి పై మొవ్వ మండలం నిడుమోలు వద్ద బుధవారం జరిగిన రోడ్డుప్రమాదంలో మోటార్ సైకిల్ లిస్ట్ గాయపడ్డాడు . ఈ ఘటనలో పెదన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కమాల్ కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన క్షతగాత్రుడిని వెంటనే మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విజయవాడ వైపు వెళ్తున్న అతనిని రాంగ్ రూట్లో వచ్చిన కారు డికొనడంతోఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు పేర్కొన్నారు సమాచారం తెలుసుకున్న కూచిపూడి పోలీసులు ఎస్సై కేఎన్ విశ్వనాథ్ పర్యవేక్షణలో సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారంతో కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు తెలిపారు.

ఏవోకు సత్కారం

విశాలాంధ్ర-కూచిపూడి : కృత్తివెన్ను మండలఅభివృద్ధి అధికారిగా పదోన్నతి పై బదిలీ అయిన మొవ్వ మండల పరిషత్ పరిపాలనాధికారి (ఏవో) నూతలపాటి శ్రీనివాసరావును బుధవారం సాయంత్రం మొవ్వ మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు కార్యదర్శులు ఘనంగా సత్కరించారు. ఆయనను ఎంపీడీవో దయాల సుహాసిని, ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, డిప్యూటీ ఎంపీడీవో ఎఎస్ కే పరమాత్మ శాలువాలతో పుష్ప గుచ్ఛాలతోఅభినందించారు. నోటిఫైడ్, నాన్ నోటిఫైడ్ (మేజర్, మైనర్) గ్రామ పంచాయతీల కార్యదర్శులు సత్కరించి వీడ్కోలు పలికారు.

గోగినేనిపాలెంలో కంటి పరీక్షలు

విశాలాంధ్ర-ఘంటసాల : గ్రామీణ ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిన సాయిదుర్గా క్లినిక్, ఆప్టికల్స్ వైద్యుల సేవలు అభినందనీయమని గోగినేనిపాలెం సర్పంచ్ కుంపటి సుశీల అన్నారు. మండల పరిధిలోని గోగినేనిపాలెం పంచాయతీలో సర్పంచ్ సుశీల, ఉప సర్పంచ్ గణపనేని వెంకటేశ్వరరావు సౌజన్యంతో పంచాయతీ ప్రాంగణంలో నాగాయలంకకు చెందిన సాయిదుర్గా క్లినిక్, ఆప్టికల్స్ వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. సీనియర్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ పీ. వీ. రామారావు ఆధ్వర్యంలో డీ. ఓ. ఎ. లు డాక్టర్ తోట శ్రీలక్ష్మీ, డాక్టర్ ఎం.రేఖన, డాక్టర్ ఎం.సుజిత్, జూనియర్ డాక్టర్ రమాదేవిలు వైద్య సేవలు అందించారు. 60 మంది కంటి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందించారు. ఘంటసాల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కుంపటి శరత్ బాబు దంపతులు, కుంపటి సందీప్, కుంపటి రాము, కుంపటి కోటి నాగులు, కుంపటి పోతురాజు, కుంపటి నాగరాజు, కుంపటి శ్రీనివాసరావు, కుంపటి కోటయ్య, గణపనేని సరళ పాల్గొన్నారు.

దళితులపై దాడులు పెరిగాయి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ (క్రైస్తవ, ముస్లిములపై దాడులు పెరుగుతున్నాయని రాష్ట్ర స్థాయి దళిత సంఘాల నేతలు ఆరోపించారు. దళితులపై దాడులు జరుగుతున్నా, అధికార పక్షం గానీ ప్రతిపక్ష పార్టీలు గానీ స్పందించడం లేదని ఆ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కైకలూరు నియోజకవర్గం దానగూడెం గ్రామంలో దళితులపై జరిగిన అత్యాచార ఘటనను ఖండిస్తూ విజయవాడ గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఐఆర్ఎస్ అధికారి ఉప్పులేటి దేవి ప్రసాద్, మాజీ ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ బాబు, జైభీం రావు పార్టీ వ్యవస్థాపకులు జడ శ్రావణ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దళితులపై దౌర్జన్యాలు పెరిగిపోయాయని తీవ్రంగా విమర్శించారు. ఈ సభకు మాల మహానాడు కృష్ణాజిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్ అధ్యక్షత వహించగా వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ జే విద్యాసాగర్, మాలమహానాడు రాష్ట్ర నేతలు,అధ్యక్షులు తుమ్మల ప్రాన్సిస్ రాజు,బేతాళ శరత్, హాజరయ్యారు.

అమ్రితసాయిలో మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర -కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. విజయవాడ ఆంధ్ర హాస్పిటల్స్, దుహితా డెంటల్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో బుధవారం కళాశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ కె. రామ మోహన రావు తెలిపారు. అమ్రిత సాయి యన్.యస్.యస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈవైద్యశిబిరంలో గుండెకు సంబంధించిన పరీక్షలు చేసి తగు సలహాలు సూచనలతో పాటు మందులను సిఫారసు చేసారు. 500 మందికి పైగా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో కళాశాల ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, యన్.యస్.యస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ బి. సాయి రామ కృష్ణ, పి. శ్రీనివాస రావులు పాల్గొన్నారు.

కొడుకు కనిపించటం లేదని ఫిర్యాదు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : తన కుమారుడు రైల్వే స్టేషన్లో తప్పిపోయినట్లు ఒక మహిళ బుధవారం రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసిందని రైల్వే హెడ్ కానిస్టేబుల్ బి శ్రీనివాసరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం తూర్పుగోదావరి జిల్లా తుని మండలంలోని చేపూరు గ్రామానికి చెందిన గారా శ్రీసత్య మధు కుమార్ (28), అతని తల్లి వరలక్ష్మీ తిరుపతి వెళ్లి ఈనెల 10న తిరుగు ప్రయాణంలో విజయవాడ రైల్వేస్టేషన్‌కు వచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.వివరాలు తెలిసినట్లయితే విజయవాడ రైల్వే పోలీస్ స్టేషన్లో గాని 9440627544, 8247897953లో సంప్రదించాలని ఆయన కోరారు.

స్కూటీని ఢీకొన్న బైక్ - వృద్ధుడికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-ఎ.కొండూరు : రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎ.కొండూరు మండలం రామచంద్రాపు రం శివారు కోమటికుంట గ్రామానికి చెందిన మట్టా రామారావు బుధవారం ఉదయం తిరువూరు- విజయవాడ జాతీయ రహదారిపై ఎ.కొండూరు మండలం చీమలపాడు పెట్రోల్ బంకు సమీపంలో స్కూటీపై వెళుతుండగా ఎదురెదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఎదురుగా ఢీకొనటంతో రామారావు ఎడమ కాలుకు తీవ్ర గాయాలై నజ్జు నజ్జు అవ్వడంతో క్షతగాత్రుడిని 108 వాహనంలో విజయవాడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా వైద్య నిపుణులు కాలు తీసేసే పరిస్థితి ఏర్పడిందని బంధువులకు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్ ఐ.చల్లా కృష్ణ తెలిపారు.

పోషకాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర - ఘంటసాల :- మండల కేంద్రమైన ఘంటసాల అంగన్వాడి సెంటర్ల నందు ఈనెల 17 నుండి 16 వరకు పోషకాహార మహోత్సవాలు నిర్వహించనున్నట్లు సెక్టార్సూపర్వైజర్ రమా నాగమణి బుధవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ 8 వ జాతీయ పోషకాహార మాసోత్సవాలు. అంగన్వాడీ కేంద్రం నుండి అందించే పౌష్టికాహారం గర్భవతులు బాలింతలు పిల్లలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఘంటసాల సెక్టర్ మల్లంపల్లి -2 అంగన్వాడీ కేంద్రం లో జరిగిన కార్యక్రమంలో తల్లుల కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు అభివృద్ధి

ఎమ్మెల్యే కే. శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ఏ కొండూరు : మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. మండల ప్రాథమిక వైద్యశాలలో స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బుధవారం ఆయన హాజరయ్యారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక వైద్యురాలు డాక్టర్ దివ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. మహిళలు కుటుంబానికి ఎంత ముఖ్యమైన పాత్ర పోషిస్తారు అందరికీ తెలిసిందేనని అన్నారు ప్రతి ఇంట్లోనూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఈ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అతిబలకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసేందుకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సిద్ధమైందని ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు గ్రామస్థాయి నుంచి నగరాల వరకు అన్నిచోట్ల వైద్య శిబిరాలను ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా వైద్యులు ఇంటింటికి తిరిగి మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలతో పాటు ముఖ్యంగా క్యాన్సర్ డే కేర్ వంటి వాటిపై కూడా పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తారని, రక్తహీనతతో మహిళలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి అలాంటి వారిని విజయవాడలోని జి జి హెచ్ తరలించి సకాలంలో సరైన వైద్యం అందేలా చూస్తారని ఆయన అన్నారు అలానే ప్రతి మహిళ కూడా తమ ఆరోగ్యాన్ని చాలా భద్రంగా చూసుకోవాలని మంచి ఆహారాన్ని తీసుకోవాలని మహిళలు బాగుంటేనే కుటుంబాలు బాగుంటాయని కుటుంబాలు బాగుంటేనే ప్రభుత్వాలు బాగుంటాయని ఆయన చెప్పుకొచ్చారు అలానే మంచి ఆరోగ్యంతో ఉంటే పిల్లలకైనా పెద్దవాళ్లకైనా ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావని ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే అవి మన చేతిలోనే ఉంటాయని రోజువారి పనుల్లో భాగంగానే మనం సరైన సమయానికి ఆహారం తీసుకోవాలని ఆయన సూచించారు ఏ కార్యక్రమంలో భాగంగా భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ కి ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ కే లక్ష్మీ ఎంపీడీవో పి శ్రీనివాసరావు, ఎస్సై చల్లా కృష్ణ, సిడిపిఓ పి కృష్ణకుమారి. కృష్ణకు మారి అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు ఏఎన్ఎం, టీడీపీకి చెందిన మండల పార్టీ అధ్యక్షుడు భరోతు పీక్లా నాయక్ తెదేపా సీనియర్ నాయకులు గద్దె కృష్ణారెడ్డి గోగులమూడి రాంప్రసాద్ రెడ్డి వేములకొండ సాంబశివరావు పిఏసిఎస్ అధ్యక్షుడు ముతకరాట హరిబాబు సాదం నరసింహ యాదవ్ గిరిజన నాయకులు బి గోపిరాజు వనపర్ల దేవిడ్ రాజు పాల్గొన్నారు.

పేరు మార్పు ప్రకటన

నేను నిరీక్షణ తాడివలస (పాస్‌పోర్ట్ నెం.N0814498) hereby ప్రకటిస్తున్నాను... నా భర్త పాస్‌పోర్ట్‌లో నా ఇంటిపేరు నిరీక్షణ తాడివలస గా నమోదు అయ్యింది. నా స్కూల్ రికార్డ్స్, ఆధార్ ప్రకారం నిరీక్షణ కుమారి పొంబా. నా భర్త పాస్‌పోర్ట్ రికార్డులో మార్చుకోవడం కోసం ... ఈ ప్రకటన గమనించబడాలి.

Sd/- నిరీక్షణ కుమారి పొంబా.

CHANGE OF NAME

I, SHAIK VAHIDHA (Old Name), D/O. AMEETH KHAN PATTAN, Resident of Flot No.303, Rohan Residency, Gollapudi, Vijayawada Rural, N.T.R. District-521225, A.P. I have Changed my name as SHAIK WAHEEDA (New Name), D/O. AMEETH KHAN PATTAN, Hereafter my name is Known as SHAIK WAHEEDA (New Name), D/O. AMEETH KHAN PATTAN.

స్వచ్ఛత అనేది ప్రచారం కాదు-జీవన విధానం కావాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : స్వచ్ఛత అనేది కేవలం ఒక ప్రచారం కాదు, అది ఒక జీవన విధానంగా ప్రతి ఒక్కరు మార్చుకొవాలని డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) మోహిత్ సోనాకియా సూచించారు.డివిజనల్ ప్రధాన కార్యాలయంలో డిఆర్ఎం,డివిజన్ వ్యాప్తంగా వివిధ కార్యాలయాల్లోని సీనియర్ అధికారులు స్వచ్ఛత ప్రతిజ్ఞలను చేయించారు.స్వచ్ఛోత్సవ్ క్లీన్ అండ్ గ్రీన్ ఫెస్టివిటీస్ అనే పేరుతో దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛతా ఉద్యమంతో కలిసి విజయవాడ డివిజన్ వ్యాప్తంగా బుధవారం స్వచ్ఛతా హీ సేవ (ఎస్‌హెచ్ఎస్) 2025 ప్రచారాన్ని ప్రారంభించింది.దానిలో భాగంగా అక్టోబర్ 2 వరకు జరిగే ఈ ప్రచారంలో ప్రజా స్థలాలను మార్చడం,పర్యావరణ అనుకూల వేడుకలను ప్రోత్సహించడం లక్ష్యంగా అనేక ప్రభావవంతమైన కార్యకలాపాలు ఉంటాయి.పరిశుభ్రత లక్ష్య యూనిట్ (సిటియు) పరివర్తనలు: గుర్తింపు,పునరుద్ధరణ, రైల్వేస్టేషన్లు,రైల్వే ప్రాంగణాలలో చెత్త ప్రదేశాలను నిర్లక్ష్యం చేశారు.పారిశుధ్య పునరుద్ధరణ చేసి సుందరీకరణ పనులు చేపడుతున్నారు.పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం,భద్రతను నిర్ధారించడానికి నివారణ ఆరోగ్య పరీక్షలు, పిపిఇ కిట్ పంపిణీ,సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు.క్లీన్ గ్రీన్ ఉత్సవాలు: పర్యావరణ అనుకూలమైన, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత వేడుకలను ప్రోత్సహించడం, జనసమ్మర్ధం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో స్వచ్ఛతా కీ రంగోలి, వేడుకల తర్వాత శుభ్రపరిచే డ్రైవ్‌లు ఉన్నాయి.చెత్త రహిత వాతావరణాన్ని సృష్టించడంలో పౌరుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి అవగాహన ప్రచారాలు, పోటీలు,ర్యాలీలు చేపడుతారు.నేటి నుండి స్టేషన్లు, కార్యాలయాలు, ప్రజా ప్రదేశాలలో స్వచ్ఛంద శ్రమదానం (పరిశుభ్రతా కార్యక్రమాలు) నిర్వహించబడ్డాయి. ప్రతి ఒక్కరు పరిశుభ్రమైన భవిష్యత్తు కోసం సమిష్టి బాధ్యత తీసుకొవాలని సూచించారు.పరిశుభ్రమైన, పచ్చని భారతదేశం కోసం మా ఉమ్మడి దార్శనికతను ప్రతిబింబిస్తుందన్నారు. మహాత్మా గాంధీ జయంతి,దసరా ఉత్సవాలతో సమానంగా వచ్చే 2 అక్టోబర్ వరకు జరిగే స్వచ్ఛ భారత్ దివస్ పేరుతో అవగాహన కార్యకలాపాలు, ర్యాలీలు,ప్రత్యేక పరిశుభ్రత డ్రైవ్‌లను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎంలు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) పి.ఇ. ఎడ్విన్,శ్రీనివాసరావు కొండా(ఆపరేషన్స్),సీనియర్ బ్రాంచ్ అధికారులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి సేవలో ద్వారకా

విశాలాంధ్ర-చల్లపల్లి : మోపిదేవిలో భక్తులచేత ప్రతి రోజూ విశేష పూజలు అందుకుంటున్న శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు బుధవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయన్ను ఆలయ డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు, సూపరిడెంట్ బొప్పన సత్యనారాయణ, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తిరుమలరావును ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, ప్రసాదాలు మరియు శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు అందజేశారు. ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతలను ప్రశంసించారు. ప్రజల అభ్యుదయానికి, స్వామివారి కటాక్షం ఉండాలని కోరుకున్నారు.

రెండవ రోజు వీఆర్ఏల ధర్నా

విశాలాంధ్ర -కూచిపూడి : ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపుమేరకు నిర్వహించే రెండు రోజులు ధర్నా కార్యక్రమాల నిర్వహణకు మొవ్వ తహశీల్దార్ కే మస్తాన్‌కు బుధవారం మండల వీ.ఆర్.ఏ.ల సంఘ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. పరిష్కారానికి వీఆర్ఏల పదోన్నతుల కోసం రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు ఈనెల 18 19 తారీకు(గురు, శుక్ర వారాలు)ల్లో ధర్నా చేపట్టనున్నట్లు మండల వీఆర్ఏల సంఘ అధ్యక్షుడు గట్టు రాజేష్, కార్యదర్శి పామర్తి రామస్వామి, కోశాధికారి గోవాడ శ్రీరామ్ మూర్తి ల ఆధ్వర్యంలో వీఆర్ఏలువినతి పత్రాన్ని అందజేశారు.

పోషక మాసోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో పోషక మా సోస్తవాలు ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు పోషక మాస ఉత్సవాలు జరుపు నిమిత్తం ప్రారంభించినట్లు ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు అరుణకుమారి, శివనాగమణి లు ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు.

ఐదు అడుగుల ఎత్తు పెరిగిన కంద మొక్క

విశాలాంధ్ర-పమిడిముక్కల: ముళ్ళపూడి గ్రామంలో శ్రీనివాస రావు పెరట్లో ఐదడుగుల పెరిగిన కంద మొక్క ఇది ఐదు నెలల్లో పెరిగిందని సుమారు ఇరవై కిలోలు దుంప ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా తన పెరట్లో ఆకు కూరలు, సోర,బీర వంటి కూరగాయలు పండిస్తానని తెలిపారు. వచ్చి వింతగా కంద మొక్క పరిశీలించి వెళ్ళుతున్నారు.

గర్భిణీలకు జీవనాడి అంగన్వాడిలు : ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి :- అంగన్వాడీ కేంద్రాలు గర్భిణీలకు, బాలింతలకు, ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు జీవనాడి వంటివని వెమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎం సముద్రవేణి అధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యతిథిగా పాల్గోన్న ఎమ్మెల్యే ఐసీడీఎస్ పరిధిలో గర్భిణిలకు, బాలింతలకు, చిన్నారులకు అందించే పోషక పదార్థాలు పరిశిలించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేవు నాగలక్ష్మీ పాల్గొన్నారు.

మొవ్వలో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం

విశాలాంధ్ర, కూచిపూడి : ఆరోగ్యవంతమైన మహిళలే బలమైన కుటుంబానికి పునాదని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గంలోని మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో అక్టోబర్ రెండవ తారీకు వరకు నిర్వహించే"స్వస్థ్ నారిసశక్తి పరివార్ అభియాన్"కార్యక్రమాన్ని వైద్యాధికారులతో కలిసి బుధవారం ప్రారంభించి పలు సూచనలు ఇచ్చారు. అక్టోబర్ 2 వరకు 104 సంచార వైద్యశాల ద్వారా ఆయా గ్రామాలలో మహిళలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, బువ్వ పిఏసిఎస్ అధ్యక్షులు మండవ రత్నగిరిరావు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వీరంకి తులసీదాస్, తాసిల్దార్ కే మస్తాన్, ఎంపీడీవో డి సుహాసిని వైద్యాధికారులు డాక్టర్ సిహెచ్ రాజేశ్వరి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ ఎంపిఎన్. వి.రామకృష్ణ (ఎండి), గైనకాలజిస్ట్ డాక్టర్.దుర్గా శైలజ రెడ్డి, ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ భగవాన్, స్థానిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి మహిళ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలి: డాక్టర్ శ్రావిక

విశాలాంధ్ర -పెదపారుపూడి : ప్రతి మహిళ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ఆ విధానంలోనే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వస్తినారి - స్వశక్తి పరివార్ అభియాన్" పెదపారుపూడి ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని యలమర్రు పిహెచ్సి వైద్యులు డాక్టర్ జి. రాజేంద్రప్రసాద్, వెంట్రప్రగడ పీహెచ్సీ వైద్యులు డాక్టర్ బి. ఆర్. సందీప్, పెదపారుపూడి పిహెచ్సి వైద్యులు డాక్టర్ శ్రావికలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు చంద్రశేఖర రావు, రాజరాజేశ్వరి, అంకిరెడ్డి, నగేష్, విజయ్ కుమారి, పద్మకుమారి, పద్మలత, సాయి కళ్యాణ్, హెల్త్ అసిస్టెంట్ వరప్రసాద్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సుపోషిత్ భారత్ సక్షంభారత్ ప్రారంభం

విశాలాంధ్ర, కూచిపూడి : జన ఆందోళన పోషకాహార భద్రత ఆరోగ్యకరమైన జీవనశైలి కార్యక్రమాలు మొవ్వ మండలం పెదపూడి, పెదముత్తేవి, మొవ్వ అంగన్వాడీ కేంద్రాల ద్వారా బుధవారం ప్రారంభించారు. నెలరోజులపాటు జరిగే ఈ కార్యక్రమం తొలి రోజున మొవ్వలో పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా లాంఛనంగా ప్రారంభించగా అంగన్వాడీ కేంద్రాల్లో ఆయా సూపర్వైజర్స్ నిర్వహించారు. కూచిపూడి సెక్టార్ సూపర్వైజర్ ఏఎస్ కళ్యాణి పర్యవేక్షణలో పెదపూడిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండెపోటుతో పడమట గాంధీ మృతి

విశాలాంధ్ర -గన్నవరం : గన్నవరం మండలం గొల్లనపల్లిలో పడమట గాంధీ (70) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు శివాజీ రెండవ కుమారుడు నరేష్ భార్య పది సంవత్సరాల క్రితం మృతి చెందింది. గాంధీ గొల్లనపల్లి గ్రామంలో సీపీఐ బలోపేతానికి తన వంతు కృషి చేశారని తెలిపారు. ఆయన మృతదేహానికి సీనియర్ నాయకులు కట్టవరపు విజయరావు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. సీపీఐ గన్నవరం నియోజవర్గ కార్యదర్శి రామచందర్ జోషి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణ కార్యదర్శి నూతక్కి రామ్మోహన్‌రావు, సహాయ కార్యదర్శి చాగంటిపాటి వెంకటేశ్వరరావు, చాగంటిపాటి భవాని ప్రసాదు, గొంది శోభనచలపతిరావు, కట్టవరపు మోహనరావు, గొల్లనపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పల్లగాని మధు పల్లాగాని ఏడుకొండలు సాంబశివరావు, రంగారావు రామకోటి బాబురావు వెంగళ శివయ్య వెంగళ రంగారావు కట్టవరపు మోహన్‌రావు కట్టవరపు బెనర్జీ సింహాచారి, మాజీ జడ్పిటిసి మరిదు రాంబాబు, శ్రీవాస విద్యాసంస్థ ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్ పూలమాలు వేసి నివాళులర్పించారు.

వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టిసారించాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : రైతులు వ్యవసాయంపైనే కాకుండా వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి, కోళ్ల తదితరాలపై దృష్టిసారించాలని ఘంటసాల కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా. సుధారాణి అన్నారు. ఘం టసాల కృషివిజ్ఞానకేంద్రం వారిచే బుధవారం లక్ష్మీపురం-2 సచివాలయంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుధారాణి ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డా.బి.నవీన్ రైతులకు సమగ్ర వ్యవసాయ ప్రాముఖ్యతపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సమీకృత వ్యవసాయ విధానాల ప్రాముఖ్యత అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించి వారితో చర్చించారు. వరిసాగులో రైతులకు ఉన్న సందేహాలను నివృత్తిచేశారు. ఈ కార్యక్రమం లో మత్స్య విభాగ శాస్త్రవేత్త జె.యశ్వంత్ కుమార్, వీఏఏలు యువశ్రీ, నిహారిక, రైతులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో బుధవారం ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. పెదపూడి గ్రామానికి చెందిన యార్లగడ్డలక్ష్మీనాద్‌కు రూ.67,393 చెక్కు, కూచిపూడి గ్రామానికి చెందిన ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్యకు రూ.20 వేల చెక్కు, కాజకి చెందిన మరీదు వాణికి రూ.15 వేల చెక్కు, కూచిపూడికి చెందిన అయాచితుల కృష్ణవేణికి రూ.1.20 లక్షల చెక్కు, భట్లపెమర్రు గ్రామానికి చెందిన గుళ్ళపల్లి హరికృష్ణకు రూ.65 వేల చెక్, భట్లపెనుమర్రు గ్రామానికి చెందినమానేపల్లి లక్ష్మణరావుకి రూ.27 వేల చెక్, మొవ్వ గ్రామానికి చెందిన మండవ రామలక్ష్మికి రూ.1,18,881 చెక్కులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్, మండల తెలుగుదేశం అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వీరంకి తులసీదాస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్సుషెల్టర్‌ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ పురపాలక సంఘం పరిధిలోని నరసరావుపేట రోడ్డు, ఎన్ఎస్పి కాల్వకట్ట వద్ద శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన నూతన బస్సు షెల్టర్‌ను బుధవారంరాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు , రాష్ట్ర మహిళా కార్పొరే షన్ చైర్మన్ రాయపాటి శైలజ , శివశక్తి ఫౌండేషన్ చైర్ పర్సన్ గోనుగుంట్ల లీలావతి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ. ప్రజలకు శివశక్తి ఫౌండేషన్ అందిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, ప్రజల ప్రయోజనార్థం శివశక్తి ద్వారా బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయడం చేయటం సంతోషకరమన్నారు. కార్యక్రమం లో జిడిసిసి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, యార్లగడ్డ లెనిన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

తురకపాలెంలో కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తురకపాలెంలో బుధవారం పర్య టించారు. గ్రామంలోని రెండు తాగు నీటి పథకాలు నుండి నీటి సరఫరా, పారిశుద్ధ్య పరిస్థితి పరిశీలిం చారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. గ్రామస్తులతో మాట్లాడి పరిస్థితులపై ఆరా తీసారు. జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుందని వివరించారు. అనారోగ్య పరిస్థితులు తలెత్తితే తక్షణం వైద్య శిబిరాన్ని వినియోగించు కోవాలని కోరారు. దగ్గరలో పెద్ద పలకలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని అచ్చట వైద్య సేవలు పొందవచ్చని సూచించారు. మరగ కాచి చల్లార్చిన నీటిని తాగాలని ఆమె సూచించారు. వ్యక్తి గత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. అవగాహన పటిష్టంగా కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి చిన్న అంశాన్ని కూడా అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని అన్నారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని ఆదేశిం చారు. వైద్య పరీక్షల వివరాలు తక్షణం గ్రామస్తులకు అందించాలని ఆమె ఆదేశించారు. తురకపాలెం కార్యక్రమాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్. ఎస్.వి. రమణ వివరించారు. తాగు నీటి సరఫరా పై గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కళ్యాణ చక్రవర్తి వివరించారు. గ్రామస్తులు మాట్లా డుతూ జూన్, జూలై నెలలలో తాగు నీటి కొరత వస్తుందని, శాశ్వత పరిష్కారం కోసం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నుండి తాగు నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరారు. మాన్ హోల్స్ వద్ద ఇంకా పటిష్టంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజ నల్ అధికారి శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి.నాగసాయికుమార్ పాల్గొన్నారు.

'స్వస్త్ నారీ-సశక్త్ అభియాన్'ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: "స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్ర మాన్ని మహిళలు సద్వి నియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. బుధవారం స్థానిక కేవీపీ కాలనీ అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌లో "స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభిం చారు. ఈ అభియాన్‌లో గుండె జబ్బులు, మధుమేహం, నోటి, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్, గర్భిణుల కౌన్సిలింగ్, పోష కాహార అవగాహన, బాలికల్లో హిమోగ్లోబిన్ పరీక్షలు, రక్తహీనత నివారణ, పిల్లల సికిల్ సెల్ అనీమియా పరీక్షలు, టీకాలు వంటి విస్తృత సేవలు అందిం చబడతాయని తెలిపారు.

స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభించిన మంత్రి నాదెండ్ల

విశాలాంధ్ర - తెనాలి : దేశ ప్రధాని మోదీ జన్మదినోత్సవం సందర్భం గా తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో బుధ వారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభి యాన్ కార్యక్రమం ప్రారంభించడం సం తోషదాయం అని మంత్రి నాదెండ్ల మనో హర్ తెలిపారు. దేశ స్థితిగతులు మార్చిన వ్యక్తి మన ప్రధాన మంత్రి అన్నారు. మహిళ ఆరోగ్యం - జాతీయ ఆరోగ్యం అని ఆలోచించి స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభించారన్నారు. ఆరోగ్యవంతమైన మహిళ- శక్తి వం తమైన, ఆరోగ్యవంతమైన కుటుంబానికి నిలయంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో భాగంగా 40 మంది వృద్ధులు, దివ్యాంగులకు వీల్‌చైర్లు, వాకింగ్ స్టిక్స్, హియరింగ్ బడ్స్ అందజేశారు. తెనాలి రూరల్ కొల్లిపరలో దివ్యాంగులకు త్వరలో మరిన్ని వీల్‌చైర్లను అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ వైద్యులు, అధికారులతో కలసి స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ పోస్టర్‌ను విడుదల చేశారు. జిల్లా వైద్యశాలలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించారు. మహిళలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వైద్యులు, మహిళలు, పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

విశాలాంధ్ర–చిలకలూరిపేట: ప్రజల సమస్యలు పరిష్కరిం చటంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ముందంజలో ఉంటారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్య దర్శి బేరింగ్ మౌలాలి చెప్పారు. 30వ వార్డులోని 200 గృహాల ప్రజలకు విద్యుత్ ట్రాన్స్‌ఫారం లేని కారణంగా లో విద్యుత్ సమస్యతో విద్యుత్ సామా గ్రి కాలిపోవడం, విద్యుత్ సరఫరా లేకపోవడంతో సమస్యలు ఎదుర్కొం టు న్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారని, 10 రోజుల్లో నూతన విద్యుత్ ట్రాన్స్ ఫారం ఏర్పాటు చేయించారని మౌలాలి వెల్లడించారు. బుధవారం ట్రాన్స్ ఫారం నిర్మాణ పను లను పర్యవేక్షించిన పార్టీ నాయకులతో కలసి ఆయన పర్య వేక్షించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక ధన్యావా దాలు తెలిపారు. కార్యక్రమంలో 30 వ వార్డు టీడీపీ అధ్య క్షులు షేక్ హాజా, సెక్రెటరీ షబ్బీర్ అలీ, వైస్ ప్రెసిడెంట్ మోహిద్దీన్ మియా. హార్స్ గ్యారేజీ అధినేత నసిరుద్దీన్ ముబీన్, షేక్ మోదీన్, ఏలూరు నాగేశ్వరావు పాల్గొన్నారు.

డ్రైన్ల ఆక్రమణ నిర్మాణాలను తొలగించాలి : కమిషనర్

విశాలాంధ్ర– గుంటూరు సిటీ: గుంటూరు నగరంలో డ్రైన్లను ఆక్రమణ చేసి చేపట్టిన నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం జిజిహెచ్ దగ్గరలోని సెయింట్ జోసఫ్ స్కూల్లో వర్షం నీరు నిలిచిందని అందిన ఫిర్యాదు మేరకు కమిషనర్ సదరు స్కూల్ ని పరిశీలించి, స్కూల్ ఎదుట డ్రైన్ పై ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డ్రైన్ల ఆక్రమణ ఎంత సమస్యగా ఉంటుందో గత 3 రోజులుగా కురుస్తున్న వర్షాల వలన రోడ్ల మీద కు, ఇళ్లల్లోకి వచ్చిన వర్షం నీరు చూస్తే తెలుస్తుందని, కనుక ప్రతి ఒక్కరూ డ్రైన్ల ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కోరారు. ఈ పర్యటనలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

స్కూల్‌లో మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలి

విశాలాంధ్ర - తెనాలి : తెనాలి 22వ వార్డులోని మఠంబజార్ మున్సిపల్ స్పెషల్ ఎలిమెంటరీ స్కూల్ ను బుధవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పరిశీలించారు. ఆమె పాఠశాలలోని తరగతి గదు లను, విద్యార్థులకు అందిస్తున్న మధ్యా హ్నభోజనాన్ని పరిశీలించారు. తర గతి గదులకు కిటికీలు, విద్యుత్ సరఫరా చేయాల్సిందిగా మున్సిపల్ ఇంజ నీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్ మహబూబ్ భాష, మున్సిపల్ డిఇ అంకులు శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీర్ సూరిబాబు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

పీఎం మోదీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- గుంటూరు సిటీ: స్థానిక రామనామ క్షేత్రం సమీ పంలోని భరతమాత విగ్ర హం వద్ద భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని బుధవారం ఘనంగా నిర్వ హించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్యఅతిథిగా హాజరై బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాశ్, జిల్లా బీజేపీ అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావుతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించారు. తొలుత భారతమాత విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం కోసం అహర్నిశలు శ్రమించే మహానేత నరేంద్ర మోదీ దీర్ఘాయుష్షుతో ప్రజలకు మరింత కాలం సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ, టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ సిమెంట్ వద్ద రైతుల ఆందోళన

విశాలాంధ్ర - కారం పూడి: మండలంలోని శ్రీ సిమెంట్ కర్మాగారం వద్ద బుధ వారం రైతులు ధర్నాకు దిగారు. ఫ్యాక్టరీ స్థాపన సమయంలో ఇనుపరాజుపల్లె, కాచవరం గ్రామాల రైతుల నుండి సుమారు 1200 ఎకరాల భూములు సేక రించగా, అప్పట్లో యాజమాన్యం పలు హామీలు ఇచ్చిందని వారు గుర్తుచేశారు. భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలకు శాశ్వత ఉద్యోగాలు, అర్హతలేని వారికి కాంట్రాక్టు ఉద్యోగాలు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఆ సమయంలో కలెక్టర్ క్రాంతి లాల్ దండే సమక్షంలో భరోసా ఇచ్చారని రైతులు తెలిపారు.అయితే ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేసి రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదని రైతులు విమర్శించారు. ఇప్పటికే పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను తొలగించి, ఇతర రాష్ట్రాల కార్మికులను నియమిస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు.ఫ్యాక్టరీ యాజమాన్యం తక్షణమే రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేకపోతే పోరాటాన్ని ముమ్మరం చేస్తామని రైతులు హెచ్చరించారు.

అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులను తొలగిస్తే అసెంబ్లీ ముట్టడిస్తాం

విశాలాంధ్ర - చిలకలూరిపేట: గిరిజన గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయు లను తొలగించమని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తి గా విఫ లమైందని ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్య దర్శి బి శ్రీనునాయక్ విమర్శించారు. పట్టణంలోని పురుషోత్తమ పట్నంలోని గిరిజన గురుకుల పాఠశాల ఔట్ సోర్సింగ్ ఉపా ధ్యాయులను బుధవారం ఆయన కలిసి సమస్యలు చర్చించారు. ఈ సంద ర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం డీఎస్సీ నియామ కాలు చేసే పనిలో ఉన్నారు. తద్వారా ఇప్పటి వరకు పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులను తొలగించేం దుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో సుమా రు 191 గిరిజన గురుకుల పాఠశాలలు ఉండగా అం దులో 1700 మంది ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు ఉన్నారని చెప్పారు. వీరంతా ఎన్నో ఏళ్లుగా ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న వీరిని తొలగించే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. గతేడాది నవంబర్ లో విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఉపాధ్యాయులు ఆం దోళన కార్యక్రమాలు చేపడితే చర్చల ద్వారా సమస్య పరిష్క రిస్తామని ఆనాడు గిరిజన సంక్షేమశాఖ మంత్రి ఉపా ధ్యాయులకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్ప టికే కొంతమంది ఉపాధ్యాయులు హై కోర్టును, జాతీయ ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించినట్లు తెలిపారు. వారి ఆదేశాలను సైతం తుంగలో తొక్కి వేస్తున్నారని, జరగ నున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ ఉపాధ్యాయుల సమస్య పరిష్కరించక పోతే సంబం ధిత ఉపాధ్యాయులతో కలిసి అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పి స్టాలిన్‌బాబు, జి ఏసుదాసు, ఈ నారాయణబాబు, ఎ అంజనకుమారి, ఊర్మిళ, పవన్‌సుధా పాల్గొన్నారు.

‘అంతర్జాతీయ ఆసియా పసిఫిక్ స్ట్రోక్ కాన్ఫరెన్స్’కు స్పీకర్‌గా డాక్టర్ విజయ

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : జపాన్‌లోని హ్యోగో మెడికల్ యూనివర్శిటీ కోబె క్యాంపస్‌లో ఈ నెల 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరిగిన ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఆసియా పసిఫిక్ స్ట్రోక్ కాన్ఫరెన్స్ (ఏపీఎస్సీ)-2025 జరిగింది. ఈ కాన్ఫరెన్స్‌కు ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.విజయ స్పీకర్‌గా ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా ఐఎస్ఏ ప్రెసిడెంట్ డాక్టర్ విజయ ‘బ్రెయిన్ స్ట్రోక్-టైమ్ టూ యాక్ట్’అనే అవగాహన కార్యక్రమాన్ని, వైద్యులు, పారా మెడికల్ సిబ్బందికి అందిస్తున్న ప్రత్యేక శిక్షణ మాడ్యూల్స్‌ను పరిచయం చేశారు. మహిళల్లో పక్షవాతంకు కారణమయ్యే రిస్క్ ఫ్యాక్చర్స్, చికిత్సలను వివరించారు. ఈ మేరకు బుధవారం లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ విజయ ‘యువకులు, పిల్లల్లో బ్రెయిన్ స్ట్రోక్‌కు కారణమయ్యే వ్యాస్క్యులైటీస్, రోగ నిరోధక సంబంధిత స్ట్రోక్‌లు’ అనే అంశంపై మాట్లాడినట్లు తెలిపారు. ఈ పరిస్థితులు సంక్లిష్టమైనవని, తరచుగా నిర్ధారణ చేయబడవని, ముందుగా గుర్తించకపోతే ఫలితాలను గణనీయంగా ప్రభావితం చేస్తాయన్నారు. వీటిపై అవగాహన పెంచడం ద్వారా ముందుగా గుర్తించి చికిత్స అందించగలిగితే మెరుగైన రికవరీ, దీర్ఘకాలిక సమస్యలు తగ్గించవచ్చని ఆమె పేర్కొన్నారు. పక్షవాతం వలన రొమ్ము క్యాన్సర్ కంటే రెండింతలు ఎక్కువగా ఉంటున్నాయని, ముందస్తు రుతుక్రమం, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీఓడీ), గర్భధారణకు సంబందించిన సమస్యలు, ఎండో మెట్రియోసిస్, మెనోపాజ్ వంటి పరిస్థితులు స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతాయన్నారు. ఈ నేపథ్యంలో అవగాహనతో మహిళల్లో స్ట్రోక్‌ను ముందుగానే గుర్తించి చికిత్స అందించి ఆరోగ్యాన్ని కాపాడేందుకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.

80వ రోజుకు చేరిన జంజనం దీక్షలు

విశాలాంధ్ర - తాడికొండ : రాజధాని పరిసర ప్రాంత రైతులకు న్యాయం చేయాలని కోరుతూ ఆంధ్ర రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వర రావు నిడుముక్కల గ్రామంలో చేస్తున్న నిరాహార దీక్ష బుధవారానికి 80వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడారు. రాజధాని అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రెండవ విడత భూ సమీకరణకు ప్రభుత్వం సిద్ధపడిందని నేటికీ భూ సమీకరణపై స్పష్టత ఇవ్వలేదన్నారు. గ్రామాలలో రైతులతో సమావేశాలు నిర్వహించి మోసం చేసిందని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్ధ నిర్ణయాలతో భూముల ధరలు అమాంతంగా పడిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించడం లేదని, ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్డుపై స్పష్టత లేదన్నారు. రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని భూ సమీకరణకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం భూ సమీకరణకు వెళితే రైతుకు ఎకరాకు రూ.కోటి చెల్లించాలని, 1250 గజాలు రిటర్న్ బిల్ ప్లాట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో ఏఆర్ఎస్ పార్టీ పోటీ చేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే అన్న క్యాంటీన్‌లో రూపాయికి భోజనం పెడతామని అన్నారు.

రెరా ఛైర్మన్‌ను కలిసిన నారెడ్కో ప్రతినిధులు

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : రెరా ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిం చిన ఏ.శివారెడ్డిని నారెడ్కో క్యాపిటల్ జోన్ ప్రతినిధులు సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. శివారెడ్డి మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగం రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. స్టేక్‌హోల్డర్స్‌తో కలిసి పారద ర్శకత, సామర్థ్యం, వేగవంతమైన అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. రెరా ద్వారా నిబంధనలు కచ్చితంగా అమలు చేయడంతో పాటు, డెవలపర్స్, విని యోగదారుల ప్రయోజనాలు రక్షణ పొందేలా చూడడం మా లక్ష్యమని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో నారెడ్కో క్యాపిటల్ జోన్ అధ్యక్షులు కేసీహెచ్ అంకారావు, ఉపాధ్యక్షులు వి.శ్రీనాథ్, కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ట్రెజరర్ కె.చినతిరుపతయ్య పాల్గొన్నారు.

కౌలు రైతుల చట్టం -2019ను సవరించాలి

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వటానికి గత ప్రభుత్వం తెచ్చిన చట్టమే రైతులకు ఆటంకంగా ఉందని రైతు సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. కౌలు రైతు గుర్తింపు కార్డు తీసుకోవాలంటే దరఖాస్తు ఫారంలో భూ యజమాని సంతకం ఉండాలనే నిబంధన విధించటం వల్ల గుర్తింపు కార్డు దక్కట్లేదన్నారు. మంగళవారం స్థానిక రామన్నపేటలోని జనచైతన్యవేదిక హాల్లో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 2019 కౌలు రైతు చట్టాన్ని సవరించాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. గత ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీ ప్రకారం రానున్న అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రస్తుత కౌల్దార్ల చట్టాన్ని సవరించి, భూ యజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు, రుణాలు ఇవ్వాలని తీర్మానించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ 2011 కౌల్దార్ల చట్టాన్ని సవరించి, గత ప్రభుత్వం 2019లో తెచ్చిన చట్టంతో కౌలు రైతులకు గుర్తింపుకార్డులు దక్కటమే గగనమైందన్నారు. ఈ చట్టాన్ని సవరిస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసిన డిటిపి, గెలిచాక సవరణ ముసాయిదాపై ప్రాంతీయ సదస్సులు ఏర్పాటు చేసి, ఇప్పుడు ఆ విషయాన్ని పక్కన పెడేశారన్నారు. భూ యజమానితో సంబంధం లేకుండా గ్రామసభల్లో కౌల్దార్లను గుర్తించి, బ్యాంకుల్లో పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ కౌలు రైతుల సమస్య నేడు దేశంలో చాలా పెద్ద సమస్య అని, వీరి సంక్షేమాన్ని పట్టించుకోకపోతే అశాంతి, అలజడి పెరుగుతుందన్నారు. కౌల్దార్లలో ఎక్కువ మంది ఎస్సీ, ఎస్టీ, బిసిలేనని తెలిపారు. దేశభక్తి అంటే కౌలు రైతులకు సాయం చేయటమేనని చెప్పారు. కౌలు రైతులకు ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ కౌలుదారులే నిజమైన సాగుదారులని, వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఇటీవల మామిడి, టామాట, ఉల్లి రైతుల ధరలు లేక రూపాయి, రెండు రూపాయలకు అమ్ముకుంటున్నారన్నారు. లోన్లు, సబ్సిడీలు, గిట్టుబాటు ధరలు కల్పించి, భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాలరావు, డీబీఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినరుకుమార్, కిసాన్ ఫౌండేషన్ నాయకులు సూరయచంద్ర, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, రైతు సంఘం నాయకులు పచ్చల శివాజీ, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జె.నవీన్, ఆప్ నాయకులు దనుంజయరెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అజరు, అసైన్డ్ రైతుల సంఘం నాయకులు. ప్రసాద్, జొన్నలగడ్డ రామారావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.రామకృష్ణ, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

విశాలాంధ్ర - దుగ్గిరాల : వక్ఫ్ సవరణ చట్టం - 2025పై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కీలక సెక్షన్లను తాత్కాలికంగా నిలిపి వేస్తూ ఇచ్చిన తీర్పు ముస్లిం మైనారిటీలకు కొంత ఊరట కలిగిందని వైఎస్సార్ సీపీ ముస్లిం మైనార్టీ సీనియర్ నాయ కులు షేక్ సుభాని పేర్కొన్నారు. మం డల కేంద్రం దుగ్గిరాలలో బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ నూతన వక్ఫ్ సవరణ చట్టంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమైన నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమన్నారు. తుదితీర్పులోనూ ముస్లిం సమాజానికి పూర్తి న్యాయం జరుగు తుందని ఆశాభావం వ్యక్తంచేస్తున్నా మన్నారు. వక్ఫ్ ప్రాపర్టీ ఖరారు అధికారం కలెక్ట ర్లది కాదు ట్రీ బ్యూనల్ దేనని స్పష్టంగా తెలిపిందని, వక్ఫ్ బోర్డులో ముస్లిం మేతరులను చేర్చరాదని, ఐదేళ్లు ఇస్లాంలో ఉండాలనే నిబంధన వర్తించదని స్పష్టం చేసిం దని, సుప్రీంకోర్టు చట్టంలోని కొన్నిముఖ్యమైన అంశాలపై స్టే ఇచ్చిందని, కోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు ముస్లిం మైనార్టీలకు ఉపశమనాన్ని కలిగించాయన్నారు. వక్ఫ్ కు ఎవరైనా ఆస్తులు దానం చేయాలంటే ఐదేళ్లు ఇస్లాంను అనుస రించి ఉండాలన్న నిబంధనపై మధ్యంతర ఉత్తర్వులస్టే ఇవ్వడంపై సంతోషాన్ని వ్యక్తం పరిచారు.

స్వస్థ్ నారి, ససక్త్ పరివార్ అభియాన్ శిబిరాలు

విశాలాంధ్ర - దుగ్గిరాల : స్వస్థ్ నారి... స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మండల పరిధిలోని ఈమని, దుగ్గి రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ఆరో గ్య, కుటుంబ సంక్షేమ మం త్రిత్వ శాఖ పిలుపు మేరకు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల నేపథ్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలని ఏర్పాటు చేసారు.స్వస్త్ స్త్రీ... స్వశక్త్ పరివార్ కార్యక్రమం నెల 17 వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ వైద్య శిబిరాల్లో ముఖ్యంగా మహిళలకు బిపి, షుగర్ పరీక్షలతో పాటు పలు కాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష లను నిర్వహించడం, కంటి పరీక్షలు, దంత పరీక్షలు, మానసిక సమస్యలకి సంబంధించిన వైద్యసేవలని ఆయా విభాగాల వైద్యులు అందించారు.పరీక్షల అనంతరం అవసరమైన మం దులను ఉచితంగా అందజేశారు. విద్యార్థినిలు, మహిళలు తమ ఆరోగ్య రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వైద్య శిబిరాన్ని ఎంపిపి షేక్ జబిన్, టిడిపి మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, యార్డు చైర్మన్ ఉన్నం ఝాన్సీ రాణి, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, బిజెపి మండల అధ్యక్షులు అడపా వెంకట రావు, మాజి ఎంపిపి వెనిగళ్ళ శ్రీకృష్ణప్రసాద్, కుసుమ కుమారి, చుండూరు ఉమామహే శ్వరరావు, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఇజాజ్ అబ్దుల్ రెహమాన్, సి. ఇందిరా ఐసీడీఎస్ సూపర్వైజర్ భవాని తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా ఈమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు శ్రీవల్లి, రెహమున్నిసా ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. మండల వైస్ ఎంపిపి పసుపులేటి సాయి చైతన్య ప్రారంభించారు. వైద్యసిబ్బంది వైద్యసేవలు అందించారు.

పారిశ్రామికాభివృద్ధి, యువతకు ఉపాధి కల్పనే ధ్యేయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్టంలో నూతన పరిశ్రమలను స్థాపించేందుకు యువత ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ పిలుపునిచ్చారు. బుధవారం ఏపీఐడీసీ కార్యాలయంలో నిర్వహించిన బోర్డు మీటింగ్‌లో దేగల ప్రభాకర్ పాల్గొన్నారు. నూతనంగా ఏపీ ఐడిసిలో నూతనంగా నియమిం చబడిన డైరెక్టర్లను చైర్మన్ అభినందించి ఘనంగా సన్మానించారు. దేగల మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్పొరేషన్‌ను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరో పించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పరిస్థితి మారిపోయిందన్నారు. రాష్ట్రమంతటా పారిశ్రామిక అనుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ మొదలైందన్నారు. దాంతో పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం భారీ రాయితీలు ఇచ్చి ప్రోత్సాహిస్తోందన్నారు. రాష్టంలో నిరుద్యోగాన్ని నిర్మూలించి ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు రాయితీపై పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుందన్నారు. యువత ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని పిలుపుని చ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాం లో ఎన్నో ఇబ్బందులను పారిశ్రా మిక రంగం ఎదుర్కొందని, యాజమాన్యాలు నష్టాల ఊబిలో కూరుకు పోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్టంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేషన్ ఎండీ. డైరెక్టర్లు బాల భారతి మట్టపర్తి, జలకం రాజారావు, కటారి రమణయ్య, మనోజ్ కుమార్, భీమిశెట్టి, పండితి మల్హోత్రా పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - గురజాల : పట్టణానికి చెందిన నల్లా నవీన్ సైప్రస్ దేశంలో మే నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో వివిధ దేశాలలో స్థిరపడిన తెలుగువారు తమ ఆర్థిక సాయం చేశారు. బుధవారం స్థానిక చల్లగుండ్ల గార్డెన్స్ లో జరిగిన ఓ కార్యక్రమంలో మృతుడు నవీన్ కుటుంబానికి 14 లక్షల 9 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అందించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ కుడికాలువ ప్రాజెక్టు చైర్మన్ పులుకూరి కాంతారావు, టిడిపి పార్టీ మండల జమ్మి గుంపుల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ గడిపూడి పెద్ద చెన్నయ్య, టిడిపి నాయకులు పోటు నాగేశ్వరరావు, నేలవల్లి బొల్లయ్య, ఎస్. నజీమున్, గూడూరి జానకిరామ్ పాల్గొన్నారు.

యరపతినేనికి న్యాయవాదుల వినతిపత్రం

విశాలాంధ్ర - గురజాల : గురజాలలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరైన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావును బుధవారం గురజాల బార్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. కోర్టు భవనాల ప్రాంగణం కోసం స్థల సేకరణ, నిర్మాణం కోసం వినతి పత్రమును అసోసియేషన్ తరపున ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు అందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోట శ్రీనివాసరావు, జనరల్ కార్యదర్శి కత్తి చలమరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గురు ప్రసాద్, ఎస్.కె. నాగూర్ మస్తాన్, కే. శ్యామల రావు, సీనియర్ న్యాయవాదులు కరణం కాశీ విశ్వనాథం, షేక్ జానీ భాష, కలివెల ప్రభుదాసు, పి. కనకరాజు, నాగలక్ష్మి, ఏపీపీ కందిమళ్ళ సూర్యరాజు, న్యాయవాదుల గుమస్తా సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే యరపతినేనిని సన్మానించారు.

సన్ ఫ్లవర్ హ్యాండ్లూమ్‌ను సందర్శించిన టీటీడీ చైర్మన్

విశాలాంధ్ర-మంగళగిరి : టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి ఈ నెల 24వ తేదీ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు తొమ్మిది రోజులు పాటు తిరుమల శ్రీవారి ఆలయంలో జరిగే సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించి తిరుగు ప్రయాణంలో టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలో నడుస్తున్న సన్ ఫ్లవర్ హ్యాండ్లూమ్ షోరూమ్‌ను సందర్శించి చేనేత వస్త్రాల ప్రత్యేకతలను తెలుసుకున్నారు. షోరూమ్‌లో ప్రదర్శనకు ఉంచిన పట్టు, కాటన్, జరీ, డిజైనర్ చీరలు, సంప్రదాయ చేనేత దుస్తులను పరిశీలించిన బీఆర్ నాయుడు చేనేత కళాకారుల కృషిని అభినందించారు. స్థానిక చేనేత రంగం అభివృద్ధి చెందేందుకు ప్రతిఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. టీటీడీ తరపున కూడా చేనేత రంగానికి తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. తమ్మిశెట్టి జానకి దేవి మాట్లాడుతూ చేనేత రంగం వృద్ధి చెందితే వేలాది కుటుంబాలు ఉపాధి పొందుతాయి. సన్ ఫ్లవర్ హ్యాండ్లూమ్ ద్వారా స్థానిక కళాకారులకు మరింత అవకాశాలు కల్పిస్తున్నామని అని తెలిపారు.

రాష్ట్ర వాలీబాల్ పోటీలకు వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్ విద్యార్థి

విశాలాంధ్ర-తాడేపల్లి : బాపట్ల జిల్లా, ముత్తాయిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం జరిగిన వాలీబాల్ పోటీలలో ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హైస్కూల్ 9వ తరగతి చదివే విద్యార్థిని సిహెచ్ నవీన అండర్-14 వాలీబాల్ పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోజప్ప బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మెల్లంపూడి రవి, నూతక్కి రవి, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పలువురు విద్యార్థిని నవీనను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీ లలో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

హైకోర్టు నోటీసులను పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - మంగళగిరి : గుంటూరు జిల్లా అధికారులు హైకోర్టు, హ్యూమన్ రైట్స్ కమిషన్, ఎస్సీ కమిషన్లు జారీ చేసిన అత్యవసర నోటీసులను బేఖాతరు చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ చిలుపూరు నాగరాజు మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజల న్యాయ హక్కులను రక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబించడం గర్హనీయమని పేర్కొన్నారు. బాధ్యతారాహిత్యానికి కారణమైన సంబంధిత అధికారులను వెంటనే సస్పెండ్ చేసి, శాఖాపరమైనదీ, చట్టపరమైనదీ కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల బాధితులు న్యాయం కోసం సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల ప్రజలకు విశ్వాసం ఉండాలంటే ప్రభుత్వమే జోక్యం చేసుకుని బాధ్యత లేని అధికారులను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని చిలుపూరు నాగరాజు మాదిగ స్పష్టం చేశారు.

నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం : పిన్నెల్లి

విశాలాంధ్ర - మాచర్ల : వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు కక్ష సాధింపు చర్యలు తప్ప ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధేంటో చూపించాలని మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సూటిగా ప్రశ్నించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తనపై అక్రమ కేసులు బనాయించి 54 రోజులు జైలుకు పంపించడం దుర్మార్గమన్నారు. టిడిపి వాళ్ళే ఆధిపత్యం కోసం గుళ్ళపాడు జంట హత్యలకు పాల్పడితే అది వైసిపి నాయ కులకు ఏం సంబంధం అని ఆయన ప్రశ్నించారు. తనపై 13 కేసులను అక్రమంగా బనాయిం చినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఫ్యాక్షన్ కు తావు లేకుండా ప్రజాభిమానంతో తాను 4 సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించానని, అలాంటి తనపై ఫ్యాక్షన్ ముద్రను వేయాలని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ఎమోషనల్ రాజకీయాలకు పాల్పడుతున్నాడన్నారు. ఎమ్మెల్యేగా బ్రహ్మా రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఇప్పటికే 574 వైసీపీ కుటుంబాలను గ్రామాల నుండి బహిష్కరించలేదా చెప్పాలన్నారు. వైసిపి నాయకులు కార్యకర్తల పై పిడి యాక్ట్ నమోదు చేయడం దానికి సహకరించిన ఎస్సై కంచి శ్రీనివాసరావు, కలెక్టర్ అరుణ్ బాబు సమాధానం చెప్పాలన్నారు. అక్రమ కేసులు బనాయించేందుకు సహకరిస్తున్న కొందరు పోలీస్ అధికారులు భవిష్యత్తులో సమాధానం తప్పక చెప్పుకోవాల్సి ఉంటుందన్నారు. అనధికారికంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి చెన్ రూపంలో డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఒకవైపు అక్రమాలకు పాల్పడుతూనే మరోవైపు మీడియా ముందు భయపెడితే... భయపడేది లేదన్నారు. టిడిపి పాలనపై నియోజకవర్గ ప్రజల్లో అభద్రతాభావం నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమన్నారు. మంచికల్లు గ్రామం కేంద్రంగా రేషన్ మాఫియా నడుస్తున్న సంగతి వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నాడు టిడిపి హయాంలో వరికపూడిసెల ప్రాజెక్టు ఎందుకు కట్టలేకపోయారో ఎమ్మెల్యే బ్రహ్మా రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ఆ నాడే మాజీ సీఎం జగన్ హయాంలో జీవో నెంబర్ 177 తో, వరికపూడిసెల ప్రాజెక్టుకు అన్ని అనుమతులు తీసుకు వచ్చి, రూ. 3800 కోట్లు కేటాయించిన సంగతిని ఆయన గుర్తు చేశారు. అక్రమ కేసులు, కక్ష సాధింపు చర్యలు పక్కన పెట్టి ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వరికపూడిసెల, నియోజకవర్గ అభివృద్ధికి నిధుల కోసం పోరాడాలని ఆయన హితవు పలికారు.

నుదురుపాడు పీహెచ్‌సీలో ఉచిత వైద్య శిబిరం



విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : స్వస్థ నారి-శశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ఆరోగ్యవంతమైన మహిళా శక్తివంతమైన కుటుంబం అనే ఈ కార్యక్రమం ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వ తేది వరకు జరుగుతుంది. ఇందులో భాగంగా బుధవారం ఫిరంగిపురం మండలం నుదురుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్త్రీలు, పిల్లలు వైద్య నిపుణులు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, శిశువులకు టీకాలు, కిశోరబాలికలకు అవగాహన కంటి పరీక్షలు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ యాన్సి గ్రేస్, డాక్టర్ సబీరా బేగం, సీహెచ్ఓ ఎన్‌వీ లక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ కె.సుదర్శన్ రాజు, గ్రామ సర్పంచ్ నాగమల్లీశ్వరి, గ్రామ నాయకులు ఎస్‌కే మస్తాన్ వలి, జి.శివయ్య, టి.బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

డయేరియా బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

- ప్రతిఒక్కరిపై ప్రత్యేక పర్యవేక్షణ
- జీజీహెచ్ సూపరింటెండెంట్‌కు ఎమ్మెల్యే సూచన

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో డయేరియా బాధితులను బుధవారం రాత్రి గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పరామర్శించారు. బాధితులు ఎక్కడి నుంచి వచ్చారు? ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందనే విషయాలను ఆసుపత్రి సూపరిం టెం డెంట్ యశస్వీ రమణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో తాగునీటిని అంచెలంచెలుగా శుద్ధి చేస్తున్నామని తెలిపారు. తక్కెళ్లపాడు వాటర్ హెడ్స్ నుంచి వచ్చే నీటిని రిజ ర్వాయర్ల వద్ద శుద్ధి చేస్తామని, అనంతరం ఇళ్లకు సరఫరాలో అయ్యాక శాం పిల్స్ తీసుకుంటామని వెల్లడించారు. అయితే అకాల వర్షాల కారణంగా రోగాలు ప్రబలుతున్నాయని తెలిపారు. ప్రతిఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ఆసుపత్రిలో ప్రతిఒక్కరిపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండా లని ఈ సందర్భంగా సూపరింటెండెంట్ యశస్వీ రమణకు ఎమ్మెల్యే సూచిం చారు. ఏ సమయంలోనైనా తనను సంప్రదించవచ్చని తెలిపారు.

డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - గురజాల : గురజాలలో ప్రజా సమస్యల వేదిక, మండల స్థాయి ప్రభుత్వ అధికారుల తో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక చల్లగుండ్ల గార్డెన్స్ లో జరిగిన పరిష్కార వేదికకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలను అర్జీ రూపంలో ఎమ్మెల్యే యరపతినేనికు అందించారు. సమస్యలకు సంబంధించిన శాఖలతో ఎమ్మెల్యే చర్చించారు. స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ లో ఓమహిళ చిట్టీల పేరుతో మోసగించిందని ఆ ప్రాంత మహిళలు ఎమ్మెల్యేకు విన్నవించారు. అలానే మాచర్ల నుండి కర్నూలుకు ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలంటూ వినతి పత్రం అందించారు. రెవెన్యూ శాఖ, నగర పంచాయతీ, విద్యుత్ శాఖ, ఇతర శాఖల సమస్యలను అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ రేషన్ కార్డులను కార్డుదారులకు ఎమ్మెల్యే యరపతినేని అందించారు. అనంతరం మండల స్థాయి ప్రభుత్వ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దుర్గేష్ రావు, డిప్యూటీ తహశీల్దార్ డి. శ్రీనివాసరావు, కమీషనర్ వైవిఎల్. శివన్నారాయణ రావు ఎండో మెంట్ అధికారి పూర్ణచంద్రరావు, ఎంఈఓ డా. ఆకుల సత్యనారాయణ, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం, గాయం వారి పాలెం గ్రామ కాపురస్థుడు గొరిపర్తి అర్జునుడు గారి కుమారుడు వెంకటేశ్వరరావు, వయస్సు-59సం॥లు అను నేను గుంటూరు నగర నివాసులు కొంతం వెంకట సుబ్బయ్య గారి భార్య తిరుపతమ్మ, దేవరపల్లి శ్రీనివసరావు గారి భార్య శివ నాగ మల్లేశ్వరి గార్లకు చెందిన సర్వే నెం.12-9బిలో య. 0.22 సెంట్లు భూమిని నేను కొనుగోలుచేసి నా పేరట ది.07-07-1994న పొన్నూరు సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయ నందు విక్రయ దస్తావేజు నెం.1307/1994 గా రిజిస్టర్ పొంది యున్నాను. సదరు డాక్యుమెంట్లు తీసుకొని ది.10-09-2025న ఫోటోస్టాట్ కాపీ తీసుకొనుటకు మా గ్రామము నుండి నా టూవీలర్ స్కూటీపై పొన్నూరు వస్తుండగా మార్గం మధ్యలో పచ్చలతాడిపర్రు అడ్డ రోడ్డుకు వచ్చేసరికి సదరు ఒరిజినల్ దస్తావేజు జారిపోయినది. నేను వెనుతిరిగి వచ్చిన మార్గంలో ఎంత వెతికినను సదరు దస్తావేజు కన్పించలేదు. సదరు పై తెలిపిన దస్తావేజు ఎవరికైనా దొరికినచో పై తెలిపిన అడ్రసు నందు అందజేయగలరు. పై డాక్యుమెంట్ విషయంపైన పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడం జరిగింది. కావున డాక్యుమెంట్ ఏ విధంగా వాడిన వారిపై తగు చర్యలు తీసుకొనబడును. సెల్: 91002 68468

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client Sri Devarampati Vamsi Krishna, son of Sri D. V. Subbarao, resident of Flat No. 301, Aadya Emerald Residency, Ganapati Nagar, Atmakur, Mangalagiri, Guntur, Andhra Pradesh, is the absolute owner of the land bearing Plot No. LIG 480, forming part of Survey Nos. 461 to 469, admeasuring 287.04 Sq. yds., situated at Dr. A.S. Rao Nagar, Kapra, within the limits of GHMC, Kapra Circle, Keesara Mandal, Ranga Reddy District. My client is the owner of the said property and has recently lost the link documents vide Document No. 3060/2011 (Sale Deed), Document No. 3563/2015 (Cancellation Deed of Sale Deed), and Document No. 2230/2014 (Simple Mortgage Deed Without Possession) on 08-09-2025. He believes that the said documents were lost near Guntur Municipal Corporation, Guntur, while going to a Xerox shop. Hence, I am issuing this public notice to alert the General Public not to enter into any kind of transaction of sale, mortgage, lease, or any other transaction in respect of the above said property. In spite of this notice, if anybody enters into any kind of transaction in respect of the above said property basing on the lost link documents vide Document No. 3060/2011, Document No. 3563/2015, and Document No. 2230/2014 dated 08-09-2025, the same shall not be binding on my client and he shall not be liable for any loss that may be caused to the purchaser/s.

PALAM NASARAIAH, Advocate
Gautham Buddha Road, Vemulapalli Sri Krishna Bhavan, Mangalagiri-522503. Phone No. 8886428569

అభివృద్ధి చేశాం.. చర్చకు సిద్ధం : ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

విశాలాంధ్ర - వెల్దుర్తి: మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పై మాచర్ల శాసన సభ్యులు జూల కంటి బ్రహ్మానందరెడ్డి నిప్పు లు చెరిగారు. నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధిపై తాను ఎప్పుడైనా చర్చకు సిద్ధమని బుధవారం సవాల్ విసిరారు. వరికపూడిశెలపై అబద్ధపు హామీలు ఇచ్చి నాలుగు సార్లు నమ్మి గెలిపించిన ప్రజలను మోసం చేసిన దుర్మార్గుడు పిన్నెల్లి అని విమ ర్శించారు. 15 ఏళ్లుగా నువ్వు చేయలేని అభి వృద్ధిని 15 నెలల కూటమి ప్రభుత్వంలో తాము చేసి చూపించామని వెల్లడిం చారు. పిచ్చిపేలాపనలు మాని, చేసిన తప్పులకు చెంపలు వేసుకుని, నువ్వు, నీ తమ్ముడు రాజకీయ సన్యాసం తీసుకుంటే మంచిదని రామకృష్ణారెడ్డి, వెం కటరామిరెడ్డిలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వరికపూడిశెల నిర్మించకుంటే రాజకీయాలు మానుకుంటానని, తాను ఆ మాటపై కట్టుబడి ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు.

హెల్త్ సెంటర్‌లో చాక్లెట్లు పంపిణీ

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా గుంటూరు నాజ్ సెంటర్ సర్కిల్‌లో 'స్వచ్ఛ భారత్' కార్య క్రమం గుంటూరు ఈస్ట్ 6వ మండలం అధ్యక్షులు మలిశెట్టి పవన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా బీజేపీ తూర్పు ఇన్‌ఛార్జ్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ విజిట్ చేసి చాక్లెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు దారా అంబేద్కర్, జిల్లా కార్యదర్సులు దేసు సత్యనారాయణ, సురేష్ జైన్, మైనారిటీ మోర్చా షేక్. రఫీ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం

విశాలాంధ్ర - గురజాల : దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన పురస్కరించుకొని మహిళలు, పిల్లలు ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమమును గురజాల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ కాలక్రమంలో మార్పులు వచ్చాయి. మనుషులు ఆహారపు అలవాట్లు మారాయి. సంపద పెరిగే కొద్దీ ఆరోగ్యం పెరగాల్సింది పోయి అనారోగ్యం పెరుగుతుందని అందరూ ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆరోగ్యమును రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది, ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. 1994లో ఎమ్మెల్యేగా గెలుపొందినప్పుడు పరిస్థితులు వేరుగా ఉన్నాయి. టిడిపి ప్రభుత్వ హయాంలో వైద్యశాలలో భవనాలు నిర్మాణం జరిగిందన్నారు. వైద్యశాలను మరింత అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే యరపతినేని అన్నారు. ఈ సందర్భంగా వైద్యులు దేశవ్యాప్తంగా మహిళల ఆరోగ్యం కోసం పరివార్ అభియాన్ ప్రారంభించబడిందని తెలిపారు. సభలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువ చైర్మన్ పులుకూరి కాంతారావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ముందుగా వైద్యులు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే యరపతినేని స్వాగతం పలికి సన్మానించారు. అలానే దేశ ప్రధాని నరేంద్ర మోదీ కు నియోజక వర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే యరపతినేని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, కమీషనర్ శివన్నారాయణ రావు, టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు జమ్మి గుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు ఆకుల పిచ్చయ్య గుప్తా, నేలవల్లి బొల్లయ్య, పోటు నాగేశ్వరరావు, అడపా శ్రీనివాసరావు, కత్తి ప్రసంగి, అమృత లింగేశ్వర రావు, బడిదల శ్రీనివాసరావు, యు. నరసింహారావు, వైద్యశాల డెవలప్ మెంట్ మెంబర్లు పాతూరి రామకృష్ణ, ఎస్. నజీమున్, గురసాల ప్రసాదు, నగర పంచాయతీ, మండల పరిధి ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల క్లెయిమ్‌లను వెంటనే విడుదల చేయాలి

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో పెండింగులో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే విడుదల చేయా లని రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ, మంగళగిరి నగర సిపిఐ కార్యదర్శి ప్రభాకర్, ఏఐటి యుసి నియోజకవర్గ కార్య దర్శి చిన్ని సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం గుం టూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గల్లా మాధవి కార్యాలయంలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లైమ్లకు నిధులు మంజూరు చేయా లని తదితర డిమాండ్ల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. కార్మికులు తమకు హక్కుగా రావాల్సిన సంక్షేమ పథకాల కోసం పెట్టుకున్న దాదాపు 50 వేల క్లెయిమ్‌లు పెండింగులో ఉన్నాయన్నారు. కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచిందని, కానీ పెండింగు క్లెయిముల పరిష్కారం మాత్రం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 1 నుంచి జరిగే అసెంబ్లీ సమా వేశాలలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డు సమస్యలు చర్చించి వెంటనే క్లెయిమ్‌ల పరిష్కారంతో పాటు కార్మిక సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

రైతు ఆర్థికాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మంత్రి

విశాలాంధ్ర - ఈపూరు : రైతుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. మండల కేంద్రమైన ఈపూరులో బుధవారం ఈపూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రూ.11. 84 కోట్ల నిధులతో నిర్మిస్తున్న శీతల గిడ్డంగిని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావులు శంకు స్థాపన చేశారు. సభలో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులను పండ్ల తోటల పెంపకం కోసం రాయితీ ఇవ్వడం, జగన్ నిలిపి వేసిన వ్యవసాయ పనిముట్ల కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. రైతులు తాము పండించిన పంటలను గిట్టుబాటు ధర వచ్చే వరకు దాచుకునేందుకు ప్రభుత్వం కోలోస్టోరేజ్‌లను నిర్మిస్తుం

దన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రైతులు పంటలను గిట్టుబాటు ధర వచ్చే వరకు దాచుకునేందుకు శీతలగిడ్డంగిలు నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందుకోసం ఈపూరులో రూ.11,84 కోట్లతో 10 వేల టన్నుల సామర్థ్యంతో కోల్డ్‌స్టోరేజ్ నిర్మాణం చేస్తున్నామన్నారు. జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం సహకార సంఘాల ద్వారా పంట రుణాలు ఇవ్వడమే కాకుండా ఎరువులు, పురుగు మందులు కూడా సరఫరా చేస్తున్నామన్నారు. పంటలను కొనుగోలు చేసి వారికి వెంటనే డబ్బులు చెల్లించడం జరుగుతుందన్నారు. అనంతరం ఈపూరు సోసైటీ నూతన పాలకవర్గం సభ్యుల చేత జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు ప్రమాణం చేయించారు. చైర్ పర్సన్‌గా విడపలపాటి హనుమయ్య, సభ్యులుగా అసునాల కోటేశ్వరరావు, సీహెచ్ నరసింహారావులు ప్రమాణం చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, సర్పంచ్‌లు గోనుగుంట్ల శ్రీనివాసరావు, అబ్బూరి ఏడుకొండలు, డీసీ చైర్మన్ గడిపూడి వేణుగోపాల్‌రావు, టీడీపీ నాయకులు మోదుగుల సత్యన్నారాయణ, మోదుగుల నరసింహారావు, చాపల మల్లయ్య, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కన్నయ్య, మాజీ ఎంపీపీ బొల్లా వెంకటకోటయ్య, సీఈఓ పోకా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో శ్రీనివాస ఉమారామలింగేశ్వర

నిత్య అన్నదాన దేవాంగ సత్రం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - మంగళగిరి : కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వెలు గొందుతున్న తిరుపతి నగరంలో శ్రీ శ్రీనివాస ఉమా రామ లింగేశ్వర నిత్య అన్నదాన దేవాంగ సత్రం అంగరంగ వైభవంగా అక్టోబర్ నాలుగవ తేదీన ఉదయం 9:42 గంటలకు శుభ ముహూర్తంలో ప్రారంభించనున్నట్లు దేవాంగ సత్రం అధ్యక్షులు బొమ్మన దుర్గాప్రసాద్ తెలిపారు. బుధవారం మంగళగిరి పట్టణంలోని రాయల్ బాంకెట్స్‌లో మంగళగిరి అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా నిత్య అన్నదాన దేవాంగ సత్రం అధ్యక్షులు బొమ్మన దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి నక్కిన చిన్న వెంకట్ రాయుడు, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బండారు ఆనంద్ ప్రసాద్, అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం మంగళగిరి అధ్యక్షులు బల్ల వెంకటరమణలు మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీనివాసుని ఆలయం వెలిసిన మహాపుణ్యక్షేత్రం తిరుపతిలో, ఓల్డ్ తిరుచానూరు రోడ్‌లోని శ్రీ అంకాల పరమేశ్వరి దేవస్థానం పక్కన అద్భుతమైన శ్రీనివాస ఉమా రామలింగేశ్వర నిత్య అన్నదాన దేవాంగ సత్రం నిర్మాణం సర్వాంగ సుందరంగా జరుగుతోందన్నారు. ఒక యకర స్థలంలో సుమారు రూ.45 కోట్ల వ్యయంతో మూడు బ్లాకులుగా, ప్రతి బ్లాక్ 6 అంతస్తులుగా ఈ భవనం రూపుదిద్దుకుంటోంది. ఈ సత్రం ప్రారంభోత్సవం అక్టోబర్ 4వ తేదీ ఉదయం 9:42 గంటలకు శుభముహూర్తంలో ప్రారంభిస్తున్నామని వారు తెలిపారు. ఏ-బ్లాక్ అత్యాధునిక సౌకర్యాలతో 102 ఏసీ గదులు, నిత్య అన్నదానం(భోజన వసతి), విశాలమైన కార్ పార్కింగ్ ఏర్పాటు. బి-బ్లాక్ నిర్మాణంలో కొనసాగుతోంది. ఇందులో 48 సూట్ రూములు, కళ్యాణ మండపం, డైనింగ్ హాల్ ఉంటాయన్నారు. సి-బ్లాక్ త్వరలో నిర్మాణం ప్రారంభమవుతుందని చెప్పారు. విజయవాడ దేవాంగ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్ల విఠల్ రావు, మంగళగిరి దేవాంగ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మోతికి వీర వెంకట సత్యనారాయణ, గౌరవ సలహాదారులు డాక్టర్ కొసనం కోట నాగశ్యామలరావు మాస్టారు తదితరులు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు అల్లక తాతారావు, అల్లక నమశ్శివాయ, బొమ్మన శ్యాంకుమార్, యుద్ధం అప్పారావు, కనకం రాజారావు, మాన్యం అచ్చయ్య, కొమ్మన శివ, పడాల ప్రసాద్, మాన్యం రాము, బొమ్మన రవికుమార్, ఆకాశపు మల్లేశ్వరరావు, కటకం చిన సత్యనారాయణ, దోరా రాజారావు, బత్తుల శ్రీను, గోరు తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను మెరుగుపరచాలి: కేంద్ర మంత్రి

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర వ్యాప్తంగా గ్రంథాలయాలను మెరుగుపరచాలని కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు. రాష్ట్ర గ్రంథాల సంస్థ డైరెక్టర్‌గా ఎంపికైన పద్మజను గుంటూరులో బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గ్రంథాలయాల్లో మౌలిక వసతులను పెంచాలన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో కూడా గ్రంథాలయాలు ఉండే విధంగా పాలకవర్గం చర్యలు తీసుకోవాలన్నారు. గ్రంథాలయాలు మెరుగుపడితే విద్యా ప్రమాణాల్లో నాణ్యత పెరుగుతుందన్నారు. డైరెక్టర్ పద్మజ మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల నిధులను గ్రంథాలయాలకు ఇప్పించాలని కోరారు.

పారిశుద్ధ్య కార్మికులకు సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర-పెడన : పెడన పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు నూతనంగ కొనుగోలు చేసిన కన్జర్వెన్సీ సామాగ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లింగం రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, మేనేజర్ మట్ట రాజా, మున్సిపల్ ఏఈ కాగిత సీతారామాంజనేయులు, 18 వ వార్డు కోమట్ల అనిల్ కుమార్ , మాజీ కౌన్సిలర్ బెజవాడ నాగరాజు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ పి. హరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర - విస్సన్నపేట : రోడ్డు ప్రమాదంలో మరణించిన తమ పార్టీ కార్యకర్తకు జనసేన నాయకత్వం విరాళం అందజేసింది. మండలంలోని తెల్లదేవరపల్లి గ్రామానికి చెందిన పొన్నూరు రామచంద్రరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన జనసేన పార్టీలో చురుకైన కార్యకర్త కావటంతో మండల నాయకులు ఈ విషయాన్ని తమ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను మంగళవారం రాత్రి మృతుని కుటుంబాన్ని పరామర్శించి, రూ. 5లక్షల విరాళం చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్, నియోజకవర్గ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు, మండలపార్టీ అధ్యక్షుడు షేక్ యాసిన్, పుల్లేల పీఏసీఎస్ అధ్యక్షుడు కస్తూరి సీతారామస్వామి, నాయకులు నందమూరి వెంకటేశ్వరరావు, తోట కిశోర్, అడపా శ్రీనివాసరావు, కొత్త హరీష్ తదితరులు పాల్గొన్నారు.

చదరంగం పోటీలో కె.కె ఆర్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - గుడివాడ : ఇటీవల జరిగిన చదరంగం పోటీ "లలో డా။కె.కె.ఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు పలువురు మొదటి, రెం డవ, మూడు బహుతుల సాధం చినట్లు ప్రిన్సిపల్స్ సత్యరామ్, జ్యోతి, ప్రశాంతి, లక్ష్మీప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 20 విభాగాలలో జరిగిన పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు బహుమతులు సాధించి నట్లు తెలిపారు. బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ స్వర్ణలత, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర సాధనలో ఎన్ఎస్ఎస్ పాత్ర కీలకం

కె.యు ఉపకులపతి ఆచార్య కె. రాంజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : స్వర్ణాంధ్ర సాధనలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్ఫూర్తి దాయకమైన పాత్ర పోషించాలని కృష్ణావిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ పేర్కొన్నారు. బుధవారం సెనేట్ హాల్ లో విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం ఎన్ఎస్ఎస్ యూనిట్లు గ్రామాల్లో చేపట్టవలసిన సేవా కార్యక్రమాలపై విస్తృత చర్చ జరిపారు. గ్రామీణ అభివృద్ధి కోసం ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల స్ఫూర్తిదాయకమైన పాత్రను వివరించి, సమాజానికి ఉపయోగపడే విధంగా పర్యావరణ పరిరక్షణ కు చెట్లను నాటడం, ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని, ఆరోగ్య సదుపాయాలు అందుబాటులోకి తెచ్చేలా ఉచిత మెడికల్ కాయంపులు, ఆరోగ్య అవగామన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్వచ్ఛభారత్ అభియాన్‌లో భాగంగా గ్రామస్థులను భాగస్వాములు చేసి శుభ్రతా డ్రైవ్‌లు చేపట్టాలని, ఓటర్ల నమోదు, మహిళా సాధికారత, యువతకు కెరీర్ మార్గదర్శకత విషయాలపై చైతన్యం కలిగించాలని కోరారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష, ఎన్ ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త డా. ఎం.శ్రామణి, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సల్మా, డా. రవి, డా. శివ శేషారెడ్డి, పిడి.గోపి. డా. కవిత, డా. శాంతి, డా. దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఆరోగ్యం కుటుంబ మనుగడకి సోపానం : ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర - బంటుమిల్లి : మహిళా ఆరోగ్యంగా ఉంటే వారి కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందనే ఉద్దేశంతో మహిళల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. బంటుమిల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వస్థనారి స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లడుతూ ఆరోగ్యకరమైన మహిళలు తమ కుటుంబాన్ని చక్కదిద్దుకుంటారనే సత్సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల ఆరోగ్యమే పరిరక్షణగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. మహిళలు కుటుంబంలో అందరి బాగోగులు చూసుకుంటూ సమయానికి భోజనం చేయక తదితర కారణాల వలన తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తారని, దాంతో ఆరోగ్య సమస్యలు వస్తుంటాయన్నారు. వారికి ఆరోగ్యం బాగా లేకపోతే కుటుంబమంతా ఇబ్బంది పడతారని, మహిళలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రాధాన్య తనిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ వైద్య సేవల ట్రస్టు ద్వారా దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికే కాకుండా ప్రతి ఒక్కరికి 25 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సేవలు అందించే అవకాశం కల్పించామన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 17వ తేదీ నుండి వచ్చే అక్టోబర్ 2వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని ,మహిళలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతంగా జీవించాలని కాగిత వివరించారు . ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పవన్ కుమార్ కూటమినాయకులు ,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలు విద్యార్థులలో పోటీతత్వాన్ని పెంచుతాయి

విశాలాంధ్ర - కూచిపూడి : పాఠశాలల్లో నిర్వహించే ఆటల పోటీలు విద్యార్థులలో పోటీతత్వాన్ని పెంచడంతోపాటు మానసిక ఉల్లాసం కూడా కలిగిస్తాయని మొవ్వమండల విద్యాశాఖ అధికారి-1 అమ్ముల భాను ప్రకాష్ పేర్కొన్నారు. మొవ్వ పిఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్లో బుధవారం నిర్వహించిన మండల స్థాయి క్రీడా క్రీడా పోటీలు, జట్ల ఎంపికలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలు ప్రారంభించారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఆటలలో కూడా రాణించి ఆ పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు ఏడు విభాగాలైనబ్యాట్మెంటన్, ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్ యోగ, చెస్, అథ్లెటిక్స్ పోటీల కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నిమ్మగడ్డఉమాశ్రీ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గురిందపల్లిబాబురావు, స్టాఫ్ సెక్రటరీ పి.ఎస్ .కోటేశ్వరరావు, వ్యాయామ డైరెక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయులైన ఎం ఎల్ పి ఎస్ ఎస్ మనోహరి, వి కుమార్ లాల్, బి.వి.ఎన్.శివ, రాజశేఖర్, టీవీ దానా రావు, లక్ష్మణరావు, కె.వి రమణ, డి శేష గిరిరావు, పి వీరబాబు, మంతెన వర్మ, రాజశేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని 9 జిల్లా పరిషత్ హైస్కూల్స్, ఒక ఎయిడెడ్ హైస్కూల్ నుంచి క్రీడాకారులైన విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని జన్మదినోత్సవ వేడుకలు

బీజేపీ ఆధ్వర్యంలో పలు రక్తదాన శిబిరాలు

విశాలాంధ్ర - గుడివాడ : దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక వికెఆర్,వివిఎన్‌బి, ఏజికె ఇంజనీరింగ్ కళశాలలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వల్లపర్ల వెంకటేశ్వరరావు అధ్వర్యంలో సేవా పక్వాడా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్ పాల్గొని రక్తని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడి 75వ జన్మదినోత్సవాని పురస్కరించుకుని ఇంజనీరింగ్ సెక్రటరీ వేములపల్లి కొండద రామయ్య తన కళశాలలోని విద్యార్థులచే రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ 1వ అధ్యక్షుడు కెకెడి ప్రసాద్, ముద్దేల శ్రీధర్, బద్రీ, కొత్త కిరణ్, తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, బిజెపి రాష్ట్ర నాయకులు గుత్తికొండ శ్రీరాజబాబులు పాల్గొని ఆస్పత్రిలోని రోగులకు పండ్లు అందజేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ద్వారా మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందంటే, ప్రధాని నరేంద్రమోడి అందిస్తున్న సహకారం వల్లే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిడెంట్ ఎస్.ఇందిర దేవి, ఆసుప్రతి అభివృద్ధి కమిటి చైర్మన్ గుడివాడ జోన్స్, బిజెపి జిల్లా నాయకులు సూరే గాంధీ, అంగ దాల సతీష్, నాయకులు కోనేటి వెంకటేష్, మాచర్ల రామకృష్ణ(ఆర్కె), వాసుపల్లి రాంప్రసాద్, తేజ, శంకరరావు, బోనం గోపిక, పాల్గొన్నారు.

బీసీ సంఘాల ఆధ్వర్యంలో :

విశాలాంధ్ర - విస్సన్నపేట : గాండ్ల, తెలికల సంఘం ఆధ్వర్యంలో బుధవారం విస్సన్నపేటలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన కార్యక్రమాన్ని విస్సన్నపేటలో నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్ద కేక్ కత్తిరించి, వేడుక చేసుకున్నారు. అనంతరం రోగులకు పండ్లు, రొట్టెలు, పండ్ల రసాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ముత్తంశెట్టి సీతారామ్, బీజేపీ నాయకులు లాము కొండలరావు, పులపాక బాబు,తోకల శంకర్రావు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

విశాలాంధ్ర - కూచిపూడి : మొవ్వ మండలం చినముత్తేవి గ్రామంలో బుధవారం గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ సిబ్బంది నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ కొమ్ము సోదామని, ఎంపీటీసీ గారపాటి భాగ్యలక్ష్మి వాళ్ల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జోగి సాయి ప్రసాద్ గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు. జేవివోజి వెంకటయ్య మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పకుండా చేయించాలని గాలి కుంటు వ్యాధి రావడం వలన పశువులో పాల ఉత్పత్తి , పునరుత్పత్తి సామర్థ్యం తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోతారని వివరించారు. ఈ కార్యక్రమంలో పశువర్ధక శాఖ సిబ్బందైన వి ఎల్ ఓ వి రామకృష్ణ జె వివో జి వెంకటయ్య, ఏహెచ్ఏలు నరేంద్ర, అజయ్, శ్రీనివాస రావు, హెచ్.ఎ తాతబ్బాయి పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర- చల్లపల్లి : దేవ వాస్తుశిల్పి శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను చల్లపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. చల్లపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీవీరబ్రహ్మేం ద్రస్వామి ఆలయం వద్ద విశ్వకర్మ జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ ధ్వజాన్ని ఆవిష్కరించి, విశ్వకర్మ భగవానుని చిత్రపటం వద్ద పూజలు నిర్వహించారు. సూర్యుడు కన్యా సంక్రమణంలోకి ప్రవేశించిన రోజున విశ్వకర్మ జయంతిగా జరుపుకోవటం అనాదిగా వస్తున్న ఆచారమని, పంచవృత్తులకు అధిపతిగా, సృష్టికర్తగా విశ్వకర్మకు వేదాలలో విశిష్టస్థానం ఉందని వక్తలు తెలిపారు. దేశవ్యాప్తంగా జరుపుకునే విశ్వకర్మ జయంతి రోజును కేంద్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని ఈ సందర్భంగా నేతలు విజ్ఞప్తి చేశారు. విశ్రాంత ఎంపీడీవో ఓలేటి వెంకట రమణ, చల్లపల్లి ఎన్జీవో యూనిట్ నాయకులు పూసపాటి బ్రహ్మానందరావు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, జిల్లా మాజీ కోశాధికారి కేశనకుర్తి శరత్బాబు, చల్లపల్లి మండల అధ్యక్షుడు శామీరుపేట సాయిబాబు, నేతలు కావూరు పరమేశ్వరరావు, డోలా శ్రీనివాసరావు, అయ్యంకి నాగబ్రహ్మాచారి, అద్దంకి సత్యనారాయణ, పట్నాల రాజేశ్వరరావు, శామీరుపేట నాగరాజు, కేశనకుర్తి రవీంద్రబాబు, యలమర్తి శేఖర్, శామీరుపేట సత్యనారాయణ, మధు, సుతారి నాగప్రసాద్, అయ్యంకి రాహుల్ బ్రహ్మతేజ, భవిరి దీపక్, పి.రాజ్ కిరణ్, కాద రాజేష్, ఉపాధ్యాయసంఘ నేత జి.వి.తాతారావు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి రిఫ్రెష్ చేసిన మీటియర్ 350 శ్రేణి

విశాలాంధ్ర - విజయవాడ (వన్ టౌన్): మిడ్-సైజ్ మోటార్‌సైకిల్ విభాగంలో ప్రపంచ అగ్రగామిగా ఉన్న రాయల్ ఎన్‌ఫీల్డ్, భారతదేశంలో పూర్తిగా సరికొత్త, రిఫ్రెష్ చేసిన మీటియర్ 350 శ్రేణిని విడుదల చేస్తున్నామని ప్రకటించింది. బంగారు సూర్యాస్తమయాలు, వైండింగ్ హైవేలు, ప్రశాంతంగా సాగే ప్రయాణాల కోసం ప్రత్యేకంగా తయారైన మీటియర్ 350, దాని స్పష్టమైన క్రూయిజర్ డిజైన్, లక్షణం, సున్నితమైన పనితీరు, రిలాక్స్డ్ రైడింగ్ ఎర్గోనామిక్స్‌తో మిడ్ సైజ్ క్రూయిజర్ విభాగంలో కొలమానాలను నెలకొల్పుతూనే ఉంది. దేశంలో 2020లో విడుదలైన మీటియర్ 350, శ్రమరహితంగా లాంగ్ రైడ్‌లు, మెరుగైన నగర ప్రయాణాలకు ఒక శుద్ధి చేయబడిన, అందుబాటులో ఉండే మోటార్‌సైకిల్‌గా గుర్తింపు దక్కించుకుంది. రిఫ్రెష్ అయిన అవతార్‌లో, మోటార్‌సైకిల్ దాని వేరియంట్‌లలో కొత్త ఫీచర్లు, అప్‌గ్రేడ్‌లతో వస్తోంది. ఏడు అద్భుతమైన కొత్త రంగులలో ఫైర్‌బాల్, స్టెల్లార్, అరోరా, సూపర్ నోవా వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది.

జొమాటోతో మేక్‌మైట్రిప్ భాగస్వామ్యం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): భారతదేశ ప్రముఖ ఆన్‌లైన్ ట్రావెల్ కంపెనీ, మేక్‌మైట్రిప్, భారతదేశపు ఫుడ్ ఆర్డరింగ్, డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటోతో చేతులు కలిపి, రైలు ప్రయాణీకులకు వారి సీట్లకు నేరుగా భోజనాన్ని డెలివరీ చేసే సౌలభ్యాన్ని అందించింది. మేక్‌మైట్రిప్ యాప్ లో రైలు టిక్కెట్లను బుక్ చేసుకునే ప్రయాణికులు 130 పైగా స్టేషన్లలో జొమాటోలో జాబితా చేయబడిన 40 వేలకు పైగా రెస్టారెంట్ భాగస్వాముల నుండి ఆహారాన్ని ఆర్డర్ చేయవచ్చు. అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం, క్విక్ స్నాక్స్ వంటి వాటిని తన ప్రొప్రైటరీ 'లైవ్ ట్రైన్ స్టేటస్' సాధనాన్ని ఉపయోగిం చడం ద్వారా, ప్రయాణికులను అత్యంత అనుకూలమైన సమయంలో ఆర్డర్లు ఇవ్వడాన్ని ప్రోత్సహించడానికి ఈ ప్లాట్‌ఫామ్‌కు వీలు కల్పిస్తుంది.

తనైరా నుంచి 'మియారా' పండుగ కలెక్షన్

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): టాటా సంస్థకు చెందిన మహిళల ఎత్నిక్ వస్త్రాల బ్రాండ్ తనైరా, తమ పండుగ కలెక్షన్, 'మియారా: క్రాఫ్టెడ్ బై హ్యాండ్, రూటెడ్ ఇన్ ప్యూరిటీ' పేరిట విడుదల చేసింది. నేటి మహిళల కోసం చేతితో తయారు చేసిన ఈ శ్రేణి, సమకాలీన డిజైన్లను సాంప్రదాయ పనితనంతో మిళితం చేస్తుంది. విభిన్నంగా నిలిపే వైవిధ్యమైన డిజైన్ భాషను తెస్తుంది. విభిన్న నేత సంప్రదాయాలలో పట్టు, కాటన్లను కలిగి ఉన్న మియారా, వ్యక్తిగత ఆనందంగా లేదా ప్రతిష్టాత్మకమైన బహుమతిగా ఎంచుకున్నప్పటికీ, ప్రతి వేడుక క్షణాన్ని ఉన్నతీకరించడానికి రూపొందించబడింది. ఈ వేడుక స్ఫూర్తికి తోడుగా, తనైరా తాజా ప్రచారం 'ది గిఫ్ట్ ఆఫ్ ప్యూర్ లవ్' చీరను పండుగ సీజన్‌లో ప్రేమ శాశ్వత గుర్తుగా వేడుక జరుపుకుంటుంది.

వాట్సాప్ రెండవ వ్యాపార సదస్సులో నూతన ఫీచర్ల ప్రదర్శన

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): ముంబైలో జరిగిన తన రెండవ వార్షిక బిజినెస్ సమ్మిట్‌లో వాట్సాప్ నూతన టూల్స్, మెరుగైన ఫీచర్లను ఆవిష్కరించింది. ఇవి ప్రత్యేకంగా లోతైన కస్టమర్ కనెక్షన్లను పెంపొందించడానికి రూపొందించబడ్డాయి. ఇప్పటికే ఉన్న విస్తృత సామర్థ్యాలపై ఆధారపడి, వాట్సాప్ ఇప్పుడు చిన్న వ్యాపారాల కోసం కొత్త చెల్లింపు పరిష్కారాన్ని ప్రవేశపెట్టింది. ట్యాపుతో క్యూఆర్ కోడ్లను షేర్ చేయడం ద్వారా, వినియోగదారులు తమకు ఇష్టమైన చెల్లింపు పద్ధతిని ఉపయోగించి నేరుగా వాట్సాప్‌లోనే సురక్షితమైన, సౌకర్యవంతమైన చెల్లింపులు చేయగలరు. ఇన్-యాప్ కాలింగ్, బిజినెస్ ఏఐతో కస్టమర్ మద్దతును విస్తృత స్థాయిలో అందిస్తుంది. వ్యాపారాలకు ఇప్పుడు ఒకే యాడ్స్ మేనేజర్ ద్వారా వాట్సాప్, ఫేస్బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లపై తమ మార్కెటింగ్ వ్యూహాన్ని రూపొందించుకోవడం, నిర్వహించుకోవడం సులభం అవుతోంది.

ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : నియోజకవర్గంలోని ప్రత్యేక అవసరాలు గల వారికి రూ. 12.60 లక్షల విలువ గల బ్యాటరీతో నడిచే 23 ట్రై సైకిళ్లను ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు. సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాలలో యార్లగడ్డ పర్యటించిన సమయంలో ప్రత్యేక అవసరాలు గలవారు తమకు ట్రైసైకిళ్ళు ఇప్పించాలని యార్లగడ్డను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావ్ వీరికి ట్రై సైకిళ్ళు మంజూరు అయ్యేలా తగు చర్యలు తీసుకువాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ట్రై సైకిళ్లు అవసరమైన వారి వద్ద దరఖాస్తులు సేకరించిన ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది సేకరించిన దరఖాస్తులకు ఎమ్మెల్యే సిఫార్సు మేరకు బాపులపాడు మండలంలో ఇద్దరికీ, విజయవాడ రూరల్ మండలంలో నలుగురికి, గన్నవరం మండలంలో 13 మందికి, ఉంగుటూరు మండలంలో నలుగురికి మొత్తం 23 మందికి ఒక్కొక్కటి రూ. 60 వేల విలువ చేసే బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్ళను వికలాంగుల సంస్థ మంజూరు చేసింది. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఎనికేపాడులోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే వెంకట్రావు లబ్ధిదారులకు ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను తీర్చడంలో కుటమి ప్రభుత్వం ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజల ఆశయాలు ఆకాంక్షల మేరకు తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం, బాపులపాడు, విజయవాడ రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు వరుసగా గూడపాటి తులసి మోహన్, దయ్యాల రాజేశ్వరరావు, గొడ్డళ్ళ చిన్న రామారావు, టిడిపి నాయకులు మేడేపల్లి రామ, యనమదల సతీష్, బోడపాటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో "స్వస్త్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్"

విశాలాంధ్ర- ఘంటసాల : మండల పరిధిలోని శ్రీకాకుళం లో ప్రభుత్వ ఆసుపత్రిలో భారత ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వస్త్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్" ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), సర్పంచ్ ముప్పానేని రవిప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల ఆరోగ్యంపై బాధ్యతతో స్వస్త్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజుల పాటు ఏర్పాటు చేసే ప్రత్యేక శిబిరంలో అసంక్రమిత వ్యాధుల నివారణ కోసం మహిళలకు స్క్రీనింగ్, రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు చేస్తారని తెలిపారు. వీటితో పాటు తల్లి బిడ్డలకు వైద్య సేవలు, వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలు, బాలికలకు ఆరోగ్య పరీక్షలు, క్షయ వ్యాధికి స్క్రీనింగ్ పరీక్షలు, మానసిక వైద్య సేవలు, ఆయుష్ సేవలు అందిస్తారన్నారు. ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు కొండవీటి నాని, కోటి, గాదె వెంకటేశ్వరరావు, డాక్టర్లు అనిత, సాయి శరణ్య మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శృతి భారతి వేద పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఘంటశాల : శృతి భారతి వేద పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలని ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధిపతి పరిపూర్ణానందగిరి స్వామీజీ అన్నారు. బుధవారం తాడేపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన వేద పాఠశాలను, కంప్యూటర్ల గదిని పరిపూర్ణానందగిరి స్వామీజీ అసంగానందగిరి స్వామీజీ, పలువురు కూటమి నాయకులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఎన్నారై మూల్పూరి వెంకట్రావు- సావిత్రి దంపతులు ఆర్థిక సహకారం రూ. 16 లక్షల తో నూతనంగా నిర్మించే 8 వసతి, తరగతి గదుల నిర్మాణానికి స్వామీజీలు శాస్త్రోక్తంగా భూమి పూజ చేశారు. పరిపూర్ణానందగిరి స్వామిజీ మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగి ఉన్నదని, ఆచార సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయన్నారు. ఏర్పేడు వ్యాసాశ్రమ ఉత్తరాధికారి అసంగానందగిరి స్వామీజీ మాట్లాడుతూ తాడేపల్లి లో వేద పాఠశాల ఏర్పాటుకు ఎన్నారై మూల్పూరి వెంకట్రావు -సావిత్రి దంపతులు ఎంతో ఆర్థిక సహకారాన్ని అందజేశారన్నారు. విశ్రాంత సంస్కృత అధ్యాపకులు రంగాచార్యులు, గణేష్, తెదేపా నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, గొర్రెపాటి వెంకట రామకృష్ణ, గొర్రెపాటి సురేష్, యార్లగడ్డ వీరభద్ర రావు, సూరపనేని వెంకట్రావు, పెద్దశ్రమం కమిటీ సభ్యులు కాపూరు కోదండ రామయ్య, మొవ్వ శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మలబార్ గ్రూపు ప్రాజెక్ట్ లో భాగంగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియాతో 'నర్చరింగ్ బిగినింగ్స్' ఓప్పందం

విశాలాంధ్ర- విజయవాడ ఎడ్యుకేషన్ : మలబార్ గ్రూప్ తన సామాజిక కార్యక్రమంలో భాగంగా వన్ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియాతో నర్చరింగ్ బిగినింగ బార్ గ్రూపు ప్రాజెక్ట్ లో భాగంగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియాతో 'నర్చరింగ్ బిగినింగ్స్' ఓప్పందసంతకం చేసిన మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్ మరియు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియా ప్రతినిధి డాక్టర్ రోడెరికో హెచ్ ఆఫ్రిన్. కోయికోడ్ లోని మలబార్ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. సామాజిక బాధ్యత పట్ల తన నిరంతర నిబద్ధతలో భాగంగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియా సహకారంతో, 'నర్చరింగ్ బిగినింగ్స్' అనే కొత్త సి. ఎస్. ఆర్ చొరవను ప్రారంభించినట్లు మలబార్ గ్రూపు ప్రకటించింది. పట్టణ ప్రాంతాల్లో వెనుకబడిన వర్గాల తల్లులు మరియు పిల్లలకు పోషకాహారం అందించడంతో పాటు, వారి శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడానికి, పిల్లల మానసిక మరియు మేధో వికాసానికి మద్దతు ఇవ్వడానికి ఈ ప్రాజెక్ట్ రూపొందించబడింది. ఈ ప్రాజెక్టు ఒప్పందంపై సంతకాలు పూర్తి చేసిన సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్ మాట్లాడుతూ, నర్చరింగ్ బిగినింగ్స్ మాకు చాలా ముఖ్యమైన ప్రాజెక్ట్, ఎందుకంటే ఇది మా హంగర్ ఫ్రీ వరల్డ్' చొరవ యొక్క ప్రభావాన్ని మరింత విస్తరిస్తుంది. స్త్రీ గర్భం దాల్చినప్పటి నుండి, పిల్లలు జన్మించి ఎదుగుతున్న సమయంలో వారికి సరైన పోషకాహారాన్ని అందించినప్పుడు మాత్రమే పిల్లలు మానసికంగా మరియు శారీరకంగా పూర్తి సామర్థ్యంతో ఎదగగలరు. విచారకరమైన విషయం ఏమిటంటే, మన సమాజంలో చాలామంది ఈ పోషకారాన్ని పొందలేకపోతున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ తో సహకరించడం ద్వారా, మలబార్ గ్రూప్ ఆరోగ్యకరమైన సమాజాన్ని రూపొందించడంలో తన బాధ్యతను గుర్తిస్తోంది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అందించిన మద్దతు మరియు వారి సహకారానికి మేము చాలా కృతజ్ఞులం." అన్నారు. భారతదేశంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రతినిధి డాక్టర్ రోడెరికో హెచ్. ఆఫ్రిన్ మాట్లాడుతూ, "ఆరోగ్యకరమైన భవిష్యత్ తరాన్ని రూపొందించడంలో కీలకమైన ప్రాజెక్ట్ ను ప్రారంభించినందుకు మలబార్ గ్రూప్ ను వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అభినందిస్తుంది. పోషకాహారం అందించడం మరియు తల్లీబిడ్డల సంరక్షణ అనేది వారి ప్రాథమిక హక్కులు మరియు సమాజం యొక్క బాధ్యత. ప్రభావవంతమైన అనేక సామాజిక సేవా కార్యక్రమాలను మలబార్ గ్రూప్ అమలు చేస్తోంది మరియు నర్చరింగ్ బిగినింగ్స్ ప్రాజెక్ట్ కూడా గొప్ప విజయాన్ని సాధిస్తుందని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నారు.